రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622

ప్రజా TV
PRAJA TELEVISION
The People's Favour

మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541

ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్



Bhavani Publication Trust https://prajatheerpudaily.com
APTEL/2001/5268

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి : 24 | సంచిక : 362 | హైదరాబాద్ | ఆదివారం 15 డిసెంబర్ 2024 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR


## గురుకులాలకు

# గ్రీన్‌చానల్ ఫండ్స్

## ప్రయివేటుకు దీటుగా ప్రభుత్వ హాస్టల్స్



**భవిష్యత్ తరాల నిర్మాణ కేంద్రంగా గురుకులాలు**

**డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు చారిత్రాత్మకం**

**ఉపాధి కల్పనకే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ : చిలుకూరు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్లో కామన్ డైట్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి**

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

సంక్షేమ పాఠశాలల ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న వారిని భాగస్వాములుగా, భవిష్యత్ తరాలను నిర్మించడానికి పెడుతున్న పెట్టుబడిగా మాత్రమే ప్రభుత్వం భావిస్తోందన్నారు. గతంలో ఏడాదికి ఒకసారి నిధులు విడుదల చేసేవారు.. కానీ ఇప్పుడు ప్రతి నెలా 10వ తేదీలోగా గ్రీన్ చానెల్ ద్వారా నిధులు చెల్లించేలా నిర్ణయం తీసుకున్నామని సీఎం స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలంలోని చిలుకూరు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో శనివారం 'కామన్ డైట్'ను సీఎం ప్రారంభించారు. పిల్లలతో కలిసి భోజనం చేశారు. వారితో ముచ్చటిస్తూ సమస్యలను


- మిగతా 2వ పేజీలో


## కేంద్రంలో ప్రభుత్వాన్ని రద్దు చేసి మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి: అఖిలేష్ యాదవ్




3


## పార్లమెంటును తవ్వి ఏదన్నా దొరికితే అది నాదేనా?: అసదుద్దీన్ ఒవైసీ





## మన ప్రజాస్వామ్యం

# చాలా గొప్పది

పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో భారత రాజ్యాంగంపై ప్రత్యేక చర్చ వాడి వేడిగా సాగింది. కేంద్రం, ప్రతిపక్షాల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలకు దారి తీసింది. దేశంలో రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగంపై ప్రత్యేక చర్చ చేపట్టిన విషయం విధితమే. శుక్ర, శనివారాల్లో ఈ చర్చ కొనసాగింది.

**ప్రపంచానికి స్ఫూర్తిదాయకం**

**అందుకే..భారత్‌ను ప్రజాస్వామ్య మాతగా పిలుస్తున్నారు**

**లోక్‌సభలో ప్రధాని మోడీ**

**రాజ్యాంగంపై కేంద్రం దాడి చేస్తోంది**

**దేశంపై మనుస్మృతిని రుద్దాలని చూస్తోంది**

**మోడీ సర్కారుపై రాహుల్ విమర్శలు**

**అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఆరోపణల యుద్ధం**

**'రాజ్యాంగం'పై వాడి వేడిగా చర్చ**

(ప్రజాతీర్పు ప్రతినిధి, న్యూఢిల్లీ)

శనివారం సాయంత్రం ప్రధాని మోడీ చర్చకు సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "భారతదేశ గతమెంతో ఘనమైనది. 75 ఏండ్ల రాజ్యాంగ యాత్ర ఒక గొప్ప ప్రయాణం. రాజ్యాంగ నిర్మాతల దీర్ఘకాలిక దృక్పథం, సహకారంతో మనం ముందుకు సాగుతున్నాం. ఇది సంబురాలు జరుపుకోవాల్సిన క్షణం. 1950లోనే భారతదేశం ప్రజాస్వామ్యం దేశం అవుతుందని నమ్మలేదు. దేశ ప్రజాస్వామ్యం, దేశ గణతంత్రం చాలా గొప్పది. మన ప్రజాస్వామ్యం ప్రపంచానికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది. అందుకే భారత్‌ను ఇప్పుడు ప్రజాస్వామ్య మాతగా పిలుస్తున్నారు. సవాళ్లను అధిగమించి.. భారత రాజ్యాంగం మనలను ఇక్కడి వరకు తీసుకువచ్చింది. ప్రజల మధ్య ఐకమత్యం దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిసోంది. భిన్నత్వంలో ఏకత్వం


- మిగతా 2వ పేజీలో




## కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం..

# గురుకుల విద్యార్థులకు శాపం

**హరీశ్‌రావు**

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం.. గురుకుల విద్యార్థులకు శాపంగా మారిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో అనారోగ్యం పాలై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని


- మిగతా 2వ పేజీలో


# పుష్ప ఇంటికి సినీ ప్రముఖులు

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

'పుష్ప 2' ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట కేసులో అరెస్టయిన అల్లు అర్జున్ మధ్యంతర బెయిలుపై శనివారం ఉదయం చంచల్‌గూడ జైలు నుంచి విడుదలయ్యారు. అక్కడి నుంచి తన తండ్రి అల్లు అరవింద్‌తో కలిసి నేరుగా గీతా ఆర్ట్స్ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ


- మిగతా 2వ పేజీలో




# ఎన్టీఆర్ యుగపురుషుడు

**భారతరత్న ఇచ్చే వరకు పోరాటం చేస్తాం**

**ప్రజల కోసం శేషజీవితాన్ని అంకితం చేశారు**

**పాలనలో ఎన్నో మార్పులు తెచ్చారు**

**ఆయన స్ఫూర్తితో స్వర్ణాంధ్ర విజన్**

**ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ సభలో చంద్రబాబు**

**క్రమశిక్షణ, కష్టపడి పనిచేయడం పట్టుదలే ఆయనకు నివాళి: వెంకయ్య**

**తారకరామం, సినీప్రస్థానం పుస్తకాల ఆవిష్కరణ**

(ప్రజాతీర్పు ప్రతినిధి, విజయవాడ)

'సినీ రంగాన్ని, రాజకీయ రంగాన్ని ఏలిన నిజమైన యుగపురుషుడు ఎన్టీఆర్. ఆయనకు భారతరత్న ఇచ్చి తీరాల్సిందే. అప్పటి వరకు పోరాటం సాగిస్తాం. ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటిస్తే ఆ గౌరవం తెలుగుజాతికే కాదు, దేశానికి దక్కుతుంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. శనివారం రాత్రి కృష్ణా జిల్లా పెనమలూరు మండలం పోరంకిలోని ప్రైవేటు రిసార్ట్స్‌లో ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ


- మిగతా 2వ పేజీలో




# రైతుల 'ఢిల్లీ చలో' ఉద్రిక్తం



**శంభు సరిహద్దు దాటేందుకు అన్నదాతల యత్నం**

**వారిపైకి జలఫిరంగులు..17 మందికి గాయాలు**

(ప్రజాతీర్పు ప్రతినిధి, శంభు )

కనీస మద్దతు ధర సహా 11 డిమాండ్లతో 101 మంది రైతులు హరియాణా-పంజాబ్ సరిహద్దు వద్ద చేపట్టిన ఢిల్లీ చలో కార్యక్రమాన్ని హరియాణా పోలీసులు మూడోసారి భగ్నం చేశారు. శంభు సరిహద్దు దాటేందుకు యత్నించిన రైతులపై పోలీసులు భాష్పవాయువు ప్రయోగించారు. జలఫిరంగులతో రైతులను చెల్లాచెదురు చేశారు. ఘటనలో 17 మంది రైతులకు గాయాలయ్యాయి. దీంతో శంభు సరిహద్దు వద్ద ఉద్రిక్తత ఏర్పడింది. ముందు జాగ్రత్తగా


- మిగతా 2వ పేజీలో



# ఎన్టీఆర్ యుగపురుషుడు

(మొదటి పేజీ తరువాయి)

సభ నిర్వ హించారు. తొలుత ఎన్టీఆర్‌పై రూపొం దించిన 'తారకరామం' పుస్తకాన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ సినీ ప్రస్థానం పుస్తకాన్ని చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యుగపురుషులను సమాజం ఎప్పటికీ మరవదన్నారు. దీనికి ఎన్టీఆర్ నిదర్శనమన్నారు. 'ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగువారంటే ఎన్టీఆర్ గుర్తుకొస్తారు. సాధారణ రైతు కుటుంబంలో జన్మించి తెలుగువారి ఆత్మగౌరవం, అచ్చ తెలుగుదనంగా మారారు. పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లో సీఎం కావడం ఒక చరిత్ర. 1945లో మద్రాసుకు రైలు ఎక్కాక ఆయన జైత్రయాత్ర ఆగలేదు. సినీ పరిశ్రమలో ముందుగా జీతానికి ఉద్యోగంలో చేరి తర్వాత వెండితెరను ఏలారు. ప్రస్తుతం మూడేళ్లకు ఒక చిత్రం విడుదలవుతున్న సందర్భంలో ఆయన ఏడాదికి పది చిత్రాల్లో నటించేవారు. ఎన్టీఆర్ వైవిధ్యమైన పాత్రలను పోషించారు. రాముడు-రావణుడు, కృష్ణుడు-దుర్యోధనుడు ఇలా వైరుధ్య పాత్రలను పోషించినప్పుడు వాటికి ఎలా న్యాయం చేస్తారని పలుమార్లు నేను ప్రశ్నించాను. ఒక్కొక్కరిలో ఒక్కో గుణం ఉంటుందని, దాన్నే తాను చూపిస్తున్నానని ఎన్టీఆర్ చెప్పారు. సినిమాల్లో అనేక ప్రయోగాలు చేశారు. సినీరంగంలో 24 ఫ్రేమ్‌లను తెలియజేశారు. శ్రీకృష్ణుడు, వేంకటేశ్వరస్వామి పాత్రలను పోషించాల్సి వచ్చినప్పుడు మాంసాహారం తీసుకునేవారు కాదు. నేలపైనే నిద్రించేవారు. తనను ఆదరించిన ప్రేక్షకుల కోసం ఆయన శేషజీవితాన్ని అంకితం చేశారు. తొమ్మిది నెలల పాటు చైతన్యరథంపై రాష్ట్రమంతా పర్యటించారు. చివరికి పిల్లల పెళ్లిళ్లకు కూడా వెళ్లకుండా ప్రజల మ?ధ్య ఉన్నారు. ఆయన సీఎంగా పాలనకు కొత్త అర్థాన్ని ఇచ్చారు. రాజకీయంగా మహిళలకు రిజర్వేషన్లు కల్పించారు. ఢిల్లీని గజగజలాడించి నేషనల్ ఫ్రంట్‌ను అధికారంలోకి తీసుకొచ్చారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అన్న నినాదాన్ని తీసుకొచ్చారు. క్యాపిటలిజం, కమ్యూనిజం.. మీది ఏ ఇజం అన్న విలేకరుల ప్రశ్నకు మరో ఆలోచన లేకుండా హ్యూమనిజం అని సమాధానం ఇచ్చారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047 రూపొందించాం. సమాజంలో ఆర్థిక అసమానతలను తొలగించడానికి ఎన్టీఆర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి. తెలుగుజాతి ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీ ఉంటుంది' అని చంద్రబాబు అన్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ... ఎన్టీఆర్ కారణజన్ముడని, వజ్రసంకల్పం కలిగిన వ్యక్తి అని ప్రశంసించారు. గొప్పవాళ్ల చరిత్రను నిక్షిప్తం చేసుకుని నవతరానికి తెలియజేసినప్పుడు ఆ పరంపర కొనసాగుతుందన్నారు. తారకరామం, ఎన్టీఆర్ సినీ ప్రస్థానం పుస్తకాలను చాలా బాగా రూపొందించారన్నారు. 'ఎన్టీఆర్‌లో క్రమశిక్షణ, పట్టుదల, కష్టపడి పనిచేయడం వంటి గుణాలు నాకు బాగా నచ్చాయి.

# మన ప్రజాస్వామ్యం చాలా గొప్పది

(మొదటి పేజీ తరువాయి)

మనదేశ గొప్ప విధానం. బానిస మనస్తత్వంతో ఉన్నవాళ్లు దేశాభివృద్ధికి ఆటంకం కలిగించారు. కొందరు స్వార్థపరుల వల్ల అనేక కష్టాలు పడ్డాం. మన ఐక్యత దెబ్బతీసేందుకు కొందరు విషబీజాలు నాటారు. పేదలకు ఇబ్బంది లేకుండా 'వన్ నేషన్.. వన్ రేషన్ కార్డు' తెచ్చాం" అని మోడీ అన్నారు. దేశాభివృద్ధిలో మహిళల పాత్ర ఎనలేనిదని చెప్పారు. మహిళలకు అన్ని రంగాల్లో గౌరవం దక్కాలన్నారు. రాజ్యాంగం మహిళలకు అన్ని విధాలుగా అండగా ఉన్నదని చెప్పారు. దేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చాలని అన్నారు. రాజ్యాంగంపై చర్చను కూడా మోడీ ప్రతిపక్ష కాంగ్రెస్‌పై విమర్శలకు ఉపయోగించుకున్నారు. కాంగ్రెస్‌కు చెందిన ఒక కుటుంబం రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిసారీ రాజ్యాంగ సిద్ధాంతాలను బలహీనపరుస్తూ వచ్చిందని విమర్శించారు. భావ ప్రకటనా స్వేచ్ఛకు కళ్లెం వేస్తూ, అసమ్మతిని అణిచి వేసేందుకు రాజ్యాంగ సవరణలు తెచ్చిందన్నారు. "1975లో అత్యవసర పరిస్థితి (ఎమర్జన్సీ) విధించారు. యావద్దేశాన్ని ఒక జైలుగా మార్చారు. రాజ్యాంగ హక్కులను ఊడలాక్కున్నారు. మీడియాను నోరెత్తనీయలేదు. ప్రజాస్వామ్య ప్రక్రియ మొత్తం అణిచివేతకు గురైంది. కాంగ్రెస్ పార్టీపై పడిన ఈ మరక ఎప్పటి తొలగిపోదు" అని తెలిపారు. ప్రజలకు మేం అభయమిస్తుంటే, మీరు వారి బొటనవేళ్లను నరుకుతున్నారని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చ సందర్భంగా కేంద్రంపై ఆయన విమర్శలు సంధించారు. ప్రజలకు తాము అభయముద్ర గురించి చెబుతుంటే.. ప్రభుత్వం మాత్రం వారి బొటనవేళ్లను నరుకుతామంటోందని చెప్పారు. ఏకలవ్యుని బొటనవేలు తీసుకుని ద్రోణుడు అతడిని విలువిద్యకు దూరం చేసినట్టే.. ప్రభుత్వం ప్రజలను అభివృద్ధికి దూరం చేస్తోందని విమర్శించారు. "సైన్యంలోకి అగ్నివీర్ వ్యవస్థను ప్రవేశపెట్టినప్పుడే మీరు దేశ యువత బొటనవేళ్లను నరికేశారు. ఏకంగా 70 పరీక్షల పేపర్ లీకేజీలు జరిగినప్పుడే మీరు దేశ యువత బొటన వేళ్లను తెగగొట్టారు. అదానీకి ధారావి ప్రాజెక్టును అప్పగించినప్పుడు ఇక్కడి చిన్న, మధ్య తరహా వ్యాపారుల బొటనవేళ్లను కోసేశారు. దేశంలోని నౌకాశ్రయాలు, విమానాశ్రయాలు, రక్షణ పరిశ్రమను అదానీకి అప్పగించినప్పుడు దేశంలో నిజాయితీగా పనిచేసే వ్యాపారుల వేళ్లు కత్తిరించారు. ఇప్పుడు కూడా మీరు ఢిల్లీ బయట దేశ రైతులపై టియర్ గ్యాస్ ప్రయోగిస్తున్నారు.

# పుష్ప ఇంటికి సినీ ప్రముఖులు

(మొదటి పేజీ తరువాయి)

న్యాయవాది అశోక్ రెడ్డితో అరగంట చర్చించిన అనంతరం ఇంటికి వెళ్లారు. ఆయన ఇంటికి చేరుకోగానే అక్కడ వాతావరణం అంతా ఒక్కసారిగా ఉద్విగ్న భరితంగా మారింది. అల్లు అర్జున్ సతీమణి స్నేహారెడ్డి, కుమారుడు అయాన్, కూతురు అర్హ భావోద్వేగానికి గురయ్యారు. ఆయనను చూడడానికి అభిమానులు భారీగా తరలివచ్చారు. పలువురు సినీ ప్రముఖులు అల్లు అర్జున్‌ను కలసి పరామర్శించారు. దర్శకుడు సుకుమార్, చిరంజీవి సతీమణి, సురేఖ.. అల్లుఅర్జున్‌ను హత్తుకుని కంటతడి పెట్టారు. దర్శకుడు కె.రాఘవేంద్రరావు, వంశీ పైడిపల్లి, కొరటాల శివ, హరీష్ శంకర్, బోయపాటి శ్రీను నిర్మాత నవీన్ యెర్నేని, వై. రవిశంకర్, దిల్‌రాజు, డి. సురేశ్‌బాబు హీరో వెంకటేశ్, విజయ్ దేవరకొండ, ఆనంద్ దేవరకొండ, దగ్గుబాటి రానా, నాగచైతన్య, ఉపేంద్ర, సిద్ధు జొన్నలగడ్డ, సుధీర్‌బాబు, శర్వానంద్, ఆర్.నారాయణమూర్తి, సంగీత దర్శకుడు తమన్, రాజశేఖర్, జీవిత తదితరులు అల్లు అర్జున్‌ను కలిశారు. ప్రభాస్, జూనియర్ ఎన్టీఆర్ అల్లు అర్జున్‌తో ఫోన్‌లో మాట్లాడారు. శ్రీలీల బన్నీకి మద్దతు తెలిపారు.

# మెడికల్ కాలేజీకి వృద్ధురాలి మృతదేహం దానం..!

- సమాజం పట్ల బాధ్యతను చాటుకున్న ప్రతినిధులు
- గౌరవంగా స్వీకరించిన అనాటమీ విభాగం




**గోదావరిఖని, డిసెంబర్, 14**

వైద్య కళాశాలకు ఓ వృద్ధురాలి మృతదేహాన్ని దానం చేసి సమాజం పట్ల బాధ్యతను చాటుకున్నారు ఈశ్వరకృప వృద్ధుల ఆశ్రమ ప్రతినిధులు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో ఈ సంఘటన జరిగింది. వైద్య విద్యార్థులు ప్రయోగాలు చేసుకునేందుకు వీలుగా మృతదేహాన్ని సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనాటమీ విభాగంకు అప్పగించారు. ఆశ్రమ నిర్వాహకులు పీటి స్వామీ తెలిపిన వివరాల ప్రకారం...గోదావరిఖని వీర్లపల్లిలోని ఈశ్వరకృప వృద్ధుల ఆశ్రమంలో ఎన్రెడ్డి లక్ష్మీ (78) అనే కంటి చూపులేని వృద్ధురాలు గత 11నెలలుగా ఉంటోంది. రొడ్డుపక్కన దీనస్థితిలో ఉన్న ఈ వృద్ధురాలిని గుర్తించిన పోలీసులు , ఈ ఏడాది జనవరిలో ఈశ్వరకృప ఆశ్రమంలో చేర్పించారు. కండ్లు కనిపించని ఈ వృద్ధురాలిని ఆశ్రమ వ్యవస్థక అధ్యక్షుడు పిటీస్వామి అక్కున చేర్చుకున్నారు. అందరితో సరదాగా ఆశ్రమంలో ఉంటున్న వృద్ధురాలు, శనివారం తెల్లారుజామున మృతి చెందింది. కాగా, గతంలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర, అవయవ, దేహదానంపై అవగాన కార్యక్రమం నిర్వహించగా, తన మరణానంతరం కూడా దేహాదానం చేస్తానని ఆమె అంగీకారాన్ని తెలిపింది . వృద్ధురాలి కోరిక మేరకు సింగరేణి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కాలేజీకి శరీరదానం చేయడానికి ఆశ్రమ నిర్వాహకులు ముందుకు వచ్చారు. ముందుగా లక్ష్మీ పార్థివ దేహానికి ఆశ్రమంలోని వృద్ధులు, నిర్వాహకులు ఘనంగా నివాళుర్పించారు. అనంతరం ప్రత్యేక అంబులెన్స్ లో గోదావరిఖని సిమ్స్ మెడికల్ కాలేజీలోని అనాటమీ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కల్పనకు అప్పగించారు. ఈ సందర్భంగా అనాటమీ విభాగంలో లక్ష్మీ పార్థివ దేహానికి సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సీహెచ్. లింగమూర్తి, కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి, సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కె. ఎస్.వాసు, పట్టణ ప్రధాన కార్యదర్శి బోల్ల చంద్రశేఖర్, ప్రొఫెసర్లు, మెడికో స్టూడెంట్స్, సెక్యూరిటీ సిబ్బంది గౌరవ వందనం చేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. ఇప్పటి వరకు ఐదు పార్థివ దేహాలను సిమ్స్ మెడికల్ కాలేజీకి అందజేసినట్లు తెలిపారు. వైద్య పరిశోధనల కోసం, వైద్య విద్యార్థులకు నాలెడ్జ్ పెరిగేందుకు పార్థివ దేహాన్ని దానం చేయడానికి లక్ష్మీ చివరి కోరిక మేరకు ఆశ్రమ నిర్వాహకులు తీసుకున్న నిర్ణయాన్ని, ముందుండి కార్యక్రమాన్ని నిర్వహించిన సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ నిర్వాహకులను సిమ్స్ కాలేజీ అనాటమీ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కల్పన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ డైరెక్టర్లు సత్తయ్య, సుంక లింగమూర్తి, బట్టల వెంకటయ్య, రామచంద్ర రావు, మాధవ రెడ్డి పాల్గొన్నారు. వృద్ధురాలి మృతదేహన్ని మెడికల్ కాలేజీకి దానం చేసిన ఆశ్రమ నిర్వాహకులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రవణ్ కుమార్, కార్యదర్శి మేర్గు భీష్మాచారి, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పి.మల్లికార్జున్, కమాన్ పూర్ లయన్స్ క్లబ్ కార్యదర్శి నల్లవెల్లి శంకర్ తదితరులు అభినందించారు.

# రైతుల 'ఢిల్లీ చలో' ఉద్రిక్తం

(మొదటి పేజీ తరువాయి)

హరియాణా ప్రభుత్వం ఈ నెల 17 వరకు అంబాలా పరిసర ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలను నిలిపివేసింది. వాస్తవానికి రైతులు ఇదే నెల 6, 8 తేదీల్లో కూడా ఈ సరిహద్దు దాటేందుకు యత్నించి పోలీసులు అడ్డుకోవడంతో విఫలమయ్యారు. శనివారం కూడా మరోసారి అడ్డుకోవడంతో తమ ఢిల్లీ చలో కార్యక్రమాన్ని వాయిదా వేసుకున్నారు. మరోవైపు, ఈ నెల 16న పంజాబ్ బయట ట్రాక్టర్ల ర్యాలీ, ఈ నెల 18న పంజాబ్‌లో రైల్ రోకో చేపడ్తామని రైతు నాయకుడు సర్వాన్ సింగ్ పంధేర్ ప్రకటించారు. రైతుల డిమాండ్లను కేంద్రం వెంటనే పరిష్కరించాలంటూ పంజాబ్ రైతు నేత జగ్జీత్ సింగ్ కన్నౌర్ సరిహద్దు వద్ద నవంబరు 26న నిరాహార దీక్ష ప్రారంభించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా మారుతోందని రైతు సంఘాల నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# గురుకులాలకు గ్రీన్‌చానల్ ఫండ్స్

(మొదటి పేజీ తరువాయి)

అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, గురుకుల విద్య సెక్రటరీ శ్రీధర్, మహిళా చైర్‌పర్సన్ శోభారాణి, కలెక్టర్ సి.నారాయణరెడ్డి, అదన పు కలెక్టర్ ప్రతీమా సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు తాము తక్కువ అనే అపోహ బలంగా నాటుకుపోయిందని, వాటిని తొలగిం చడానికి ప్రజా ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పీవీ నరసింహారావు మొదటిసారిగా రెసిడెన్షియల్ స్కూల్ ప్రారంభించారని గుర్తు చేశారు. రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదువుకున్న వారు ఎంతో మంది ఐఏఎస్, ఐపీఎస్‌లుగా ఎంపికయ్యారన్నారు. బుర్రా వెంకటేశం ఐఏఎస్, మహేందర్‌రెడ్డి ఐపీఎస్.. వీరు సర్వేల్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులేనని, రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువుకున్న వారు ఎంతో మంది గొప్పగా రాణించారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలలో సంపూర్ణ విశ్వాసం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయానికి వచ్చిందన్నారు. విద్యా వ్యవస్థను సమూల ప్రక్షాళన చేసి, ప్రమాణాలు పెంచాలన్న దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తోందన్నారు. 'ఇటీవల ఫుడ్ పాయిజన్‌తో బాలిక మరణించడం బాధాకరం.. ఆ తల్లిదండ్రులు ఎంత బాధపడి ఉంటారో మనం అర్థం చేసుకోవాలి.. పిల్లల పట్ల శ్రీమంతుడుకి, పేదవాడికి ఒకే రకమైన ప్రేమ ఉంటుంది. మనల్ని నమ్మి వాళ్లు హాస్టళ్లకు పంపితే.. ఎంత బాధ్యతగా ఉండాలో ఒక్కసారి ఆలోచన చేయాలి. ఇది మన గౌరవ ప్రతిష్టలను పెంచేదా.. తగ్గించేదా..? ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది' అని అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని 26 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 23 లక్షల మంది విద్యార్థులు చదువుతుంటే, 11 వేల ప్రయివేట్ పాఠశాలల్లో 33 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. 8 ఏండ్ల నుంచి డైట్ చార్జీలు, 16 ఏండ్లుగా కాస్మొటిక్ చార్జీలను పెంచలేదన్నారు. ప్రజా ప్రభుత్వం అన్నీ పరిశీలించి 40 శాతం మేరకు డైట్ చార్జీలు, 200 శాతం కాస్మొటిక్ చార్జీలను పెంచిందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ దశ, దిశను మార్చి తెలంగాణ పునర్నిర్మాణంలో విద్యార్థులను భాగస్వాముల్ని చేయాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నైపుణ్యం లేకపోవడం వల్లే రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే టాటా సంస్థతో కలిసి 75 ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేశామన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా నిరుద్యోగులకు నైపుణ్యాలను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. మన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ దేశానికే ఆదర్శమన్నారు.

# గురుకుల విద్యార్థులకు శాపం

(మొదటి పేజీ తరువాయి)

లీలావతిని హరీశ్‌రావు పరామర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఈ నెల 10న కిచిడీ తిని 15 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. మంచి ఆసుపత్రికి పంపకుండా హాస్టల్‌లో ఉంచి వారికి చికిత్స అందించారు. నాలుగు రోజులు గడిచింది. అయినా వారు పూర్తి ఆరోగ్యవంతులు కాలేదు. విద్యార్థిని లీలావతిని నిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. తోటి విద్యార్థులతో ఆడుతూ, పాడుతూ బడిలో పాఠాలు నేర్చుకోవాల్సిన ఆ చిన్నారి.. మౌనంగా ఇలా నిమ్స్ ఆసుపత్రి బెడ్‌పై ఉండటం చూస్తే మనసు కలిచివేస్తున్నది. ఆ విద్యార్థిని త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను. ప్రభుత్వ నిర్లక్ష్యం అభం, శుభం తెలియని గిరిజన బిడ్డకు శాపంగా మారింది. తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగుల్చుతున్నది అని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. వాంకిడి గురుకుల విద్యార్థులకు చికిత్స అందించడంలో జరిగిన వైఫల్యం ఇక్కడ కనిపిస్తున్నది. మొన్న శైలజ మృతికి ప్రభుత్వం కారణం అయ్యింది. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్లు జరిగి విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతుంటే ప్రభుత్వం ఏం చేస్తున్నట్టు? రాష్ట్ర వ్యాప్తంగా కాదు, కనీసం సొంత జిల్లా ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలను సైతం పట్టించుకోని నిర్లక్ష్యపు ముఖ్యమంత్రి ఈ రేవంత్ రెడ్డి. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ అభం శుభం తెలియని విద్యార్థులకు శాపం అవుతున్నదని ప్రాణాలను బలిగొంటుందని రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని సార్లు చెప్పినా అర్థం కావడం లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. విద్యా మంత్రి, ఎస్సీ, ఎస్టీ మంత్రి కూడా రేవంత్ రెడ్డి. ముఖ్యమంత్రి వద్ద ఉన్న శాఖల నిర్వహణలో వైఫల్యం. చూడడానికి వెళ్తే ప్రతిపక్ష నాయకులను అడ్డుకుంటారు. సబితా ఇంద్రా రెడ్డిని, సత్యవతి రాథోడ్‌ని అరెస్టు చేశారు. ఢిల్లీ పెద్దలను ప్రసన్నం చేసుకోవడంపై ఉన్న ధ్యాస, కనీసం జిల్లాలో ఉన్న పిల్లల భవిష్యత్తుపై లేదా? నిన్న నల్గొండ %-% కేతేపల్లి మండలం గురుకులంలో ఐదో తరగతి చదువుతున్న నీలం సాయి గణేష్ పాము కాటుకు గురయ్యాడు. ఆసుపత్రి పాలయ్యాడు.

# రాజన్న కోడెలకు రక్షణ లేదా?

## ఆందోళన వ్యక్తం చేసిన భారత్ స్వాభిమాన్ ట్రస్ట్
## బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలి
## నందనం కృపాకర్



**(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి చెందిన కోడెలు అంగట్లో సరుకుగా మారడం పట్ల భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ ఆందోళన వ్యక్తం చేసింది. భక్తులు రాజన్నకు సమర్పించిన కోడెల విక్రయాలకు సంబంధించి ఇటీవల వెలుగులోకి వచ్చిన వార్తల పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ అంశంపై సమగ్ర విచారణ జరగాల్సి ఉందని, బాధ్యులైన సిబ్బంది, అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్వాభిమాన్ ట్రస్ట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నందనం కృపాకర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. శ్రీ రాజరాజేశ్వర మందిర గోశాలలో గోమాతకు రక్షణ లేదనే విషయాలను ఇటీవల జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్, వరంగల్ జిల్లా గీసుకొండలో బయటపడ్డ ఉదంతాలు బహిర్గతం చేశాయని ఆయన అన్నారు. ఈ సంఘటనలు రాజన్న భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయని అన్నారు. భక్తులు ఎంతో భక్తితో దేవాలయానికి ముడుపుగా చెల్లించిన గోమాతల రక్షణ బాధ్యత నిస్సందేహంగా ఆలయ అధికారులదే అని అన్నారు. ఆలయ గోశాలలోని గోవులకే రక్షణ లేకపోతే వాటికి ఎక్కడ రక్షణ ఉంటుందని ప్రశ్నించారు. జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్, వరంగల్ జిల్లా గీసుకొండ ప్రాంతాలలో గోశాల నిర్వాహకుల పేరిట కొందరు నకిలీ వ్యక్తులు రాజన్న ఆలయ గోవులను తీసుకువెళ్లి విక్రయిస్తూ పట్టుపడ్డ ఉదంతాలపై సంబంధిత పోలీస్ స్టేషన్లో కేసులు నమోదైన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రాజన్న ఆలయ గోవుల విక్రయాలపై ప్రతిస్పందించి ఇందుకు కారణమైన దేవాలయ అధికారులపై తగుచర్యలను తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు. రాజన్న ఆలయ గోశాల ప్రాంగణాన్ని విస్తరించి, గోవులను రక్షించడానికి కావలసిన ఏర్పాట్లను చేపట్టాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. భక్తుల మనోభావాలను కించపరిచే ఎటువంటి చర్యలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని ఆయన దేవాలయ సిబ్బందికి ,ప్రభుత్వానికి, సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ యంత్రాంగానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని అనేక దేవాలయాల అధీనంలోఉన్న గోవులను సంరక్షించి, మెజారిటీ ప్రజల విశ్వాసాన్ని పొందడానికి వెంటనే కార్యాచరణను ప్రకటించాలని డిమాండ్ చేశారు.

# నాడు దేశాన్ని జైలుగా మార్చారు.. కాంగ్రెస్ పాలకులపై లోక్‌సభలో మోదీ ఫైర్

భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా లోక్‌సభ లో రెండు రోజుల పాటు జరిగిన చర్చకు ప్రధాని నరేంద్ర మోదీ శని వారం సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన గత కాంగ్రెస్ పాలనపై విమర్శలు గుప్పించారు. 1975లో ఎమర్జెన్సీ విధించి రాజ్యాంగం కల్పించిన హక్కుల న్నింటినీ హరించారని, దేశాన్ని జైలుగా మార్చారని మోదీ ఆరోపించారు. 'రాజ్యాంగం 25 ఏళ్లు పూర్తి చేసుకున్నప్పుడు చిరిగిపోయింది. నాడు (1975 లో) ఎమర్జెన్సీ విధించారు. రాజ్యాంగ హక్కులన్నీ హరించబడ్డాయి. దేశాన్ని జైలుగా మార్చారు' అని మోదీ మండిపడ్డారు. రాజ్యాంగాన్ని గాంధీ కుటుంబం అవమా నించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యం గొం తు నొక్కిందని విమర్శించారు. ప్రజల మద్దతు లేకుం డానే కాంగ్రెస్ పార్టీ దేశాన్ని పాలించిందని వ్యాఖ్యా నించారు. దళిత నేత సీతారాం కేసరిని కాంగ్రెస్ పార్టీ అవమానించిందని, ఆయనను బాత్రూమ్‌లో బంధిం చిందని మోదీ గుర్తుచేశారు. కాంగ్రెస్ పాలకులు ఎమ ర్జెన్సీ విధించి వేల మందిని జైళ్లకు తరలించారని ఆరో పించారు. నెహ్రూ, ఇందిర, రాజీవ్ ముగ్గురూ రాజ్యాంగ స్ఫూర్తినిదెబ్బతీశారని విమర్శించారు.ఓటుబ్యాంకు రాజ కీయాలు చేస్తూ ప్రజలను విభజించారని మండి పడ్డారు.



## వీసా సంస్కరణలతో విదేశీ విద్యార్థులు తగ్గారు



యూకేలో చేపట్టిన వీసా సంస్కరణలు ఆ దేశానికి వచ్చే వారిపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా ఆ దేశానికి వచ్చే విదేశీ విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గుముఖం పట్టినట్టు ఆఫీస్ ఫర్ నేషనల్ స్టాటిస్టిక్స్ (ఓఎన్ఎస్) తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వీసాలు తగ్గడానికి ప్రధాన కారణం గతంలో లాగా యూకేలో స్థిరపడే అవకాశాలు విద్యార్థులకు తగ్గడమే అని ఇమిగ్రేషన్ నిపుణులు చెబుతున్నారు. 2024 నాటికి ముగిసే ఏడాదిలో 1.2 మిలియన్ల మంది యూకేకు వలస వచ్చారు. 2023 అక్టోబర్ నుంచి 2024 సెప్టెంబర్ వరకు విద్యార్థి వీసాల సంఖ్య 19 శాతం, డిపెండెంట్ల వీసాల సంఖ్యలో 69 శాతం తగ్గుదల నమోదైంది. ఈ ప్రభావం బ్రిటన్‌లోని యూనివర్సిటీలపై కూడా పడింది.

## సంపన్నులపై పన్నులు పెంచండి

### భారత్‌కు ఫ్రెంచ్ ఆర్థికవేత్త థామస్ పికెట్టి సూచన

న్యూఢిల్లీ: భారత్‌లో ఆర్థిక అసమానతలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ధనవంతులపై ఎక్కు వ పన్నులు విధించాలని ఫ్రెంచ్ ఆర్థికవేత్త, 'కాపి టల్ ఇన్ ది ట్వెంటీ ఫస్ట్ సెంచరీ' పుస్తక రచ యిత థామస్ పికెట్టి సూచించారు. రీసెర్చ్ అం డ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ డెవలపింగ్ కం ట్రీస్, ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ శుక్రవారం ఢిల్లీలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లా డారు. భారతదేశంలోని రూ.10 కోట్ల కం టే ఎక్కువ ఆస్తులు ఉన్న సంపన్నులపై 2 శాతం సం పద పన్ను విధిస్తే దేశ జీడీపీలో 2.73 శాతానికి సమానమైన వార్షిక ఆదాయం పెరు గుతుందని ఆయన పేర్కొన్నారు. రూ.10 కోట్ల పైన విలువైన ఆస్తులపై 33 శాతం వారసత్వ పన్నును కూడా విధించాలని ఆయన సూచిం చారు.

## కేంద్రంలో ప్రభుత్వాన్ని రద్దు చేసి మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి: అఖిలేష్ యాదవ్



జమిలి ఎన్నికలకు సంబంధించిన 'ఒక దేశం, ఒకే ఎన్నిక' బిల్లు ప్రతిపాదనపై సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ మండిపడ్డారు. ఇంత హడావిడి చేస్తున్న ప్రధాని మోదీ కేంద్రంలో ప్రభుత్వాన్ని రద్దు చేసి మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. శనివారం పార్లమెంట్‌లో రాజ్యాంగంపై చర్చ జరిగింది. ప్రధాని మోదీ హాజరై ఈ చర్చలో పాల్గొని ప్రసంగించారు. కాగా, అఖిలేష్ యాదవ్ ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' ప్రతిపాదనపై మండిపడ్డారు. 'ఈ నివేదికలో 2,000 పేజీలు ఉంటాయని నేను అనుకుంటున్నా. నివేదిక ఏమిటో కూడా మాకు తెలియదు. 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' తీసుకురావడానికి వారు ఇంత హడావిడి చేస్తున్నారు. ప్రధాని మోదీ ఇవాళ (పార్లమెంట్‌కు) వస్తున్నారు. ప్రభుత్వాన్ని ఆయన రద్దు చేయాలి. రాజ్యాంగంపై చర్చ జరుగుతున్నప్పుడు ఇదే మంచి సమయం. మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి' అని మీడియాతో అన్నారు.

## పార్లమెంటును తవ్వి ఏదన్నా దొరికితే అది నాదేనా?: అసదుద్దీన్ ఒవైసీ




మతపరమైన కట్టడాలను సర్వే చేయాలనీ, కూల్చివేయాలన్న వాదనలపై ఏఐఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంటును తవ్వి ఏదన్నా దొరికితే అది నాదే అవుతుందా? అని ప్రశ్నించారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శనివారం లోక్‌సభలో జరిగిన చర్చలో ఒవైసీ మాట్లాడారు. '500 ఏళ్ల క్రితం మసీదు ఉండేదా? అని నన్ను అడుగుతున్నారు. పార్లమెంటును తవ్వి ఏదైనా దొరికితే అది నాది అవుతుందా?' అని నిలదీశారు. ఈ సందర్భంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 25, దాని నిబంధనలను ఆయన ప్రస్తావించారు. అలాగే మతాలకు సంబంధించిన పలు ఆర్టికల్స్‌ను గుర్తు చేశారు. కాగా, ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ ఆస్తులను లాక్కోవడానికి ప్రయత్నిస్తోందని అసదుద్దీన్ ఒవైసీ ఆరోపించారు. 'ఆర్టికల్ 26 చదవండి. మతపరమైన, ధార్మిక ప్రయోజనాల కోసం సంస్థలను స్థాపించే, నిర్వహించే హక్కును మతపరమైన వారికి ఈ ఆర్టికల్ ఇస్తుంది. వక్ఫ్‌కు రాజ్యాంగంతో సంబంధం లేదని ప్రధానమంత్రి చెప్పారు. ప్రధానమంత్రికి ఎవరు బోధిస్తున్నారు? ఆర్టికల్ 26 చదివేలా చేయండి. మీ బలం ఆధారంగా వక్ఫ్ ఆస్తులను లాక్కోవడమే మీ లక్ష్యం' అని విమర్శించారు. అలాగే దేశంలో ఉర్దూ భాషను అంతం చేసి హిందుత్వ సంస్కృతిని పెంపొందించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆయన మండిపడ్డారు.

# మీకూ, మాకు తేడా అదే.. కేంద్రంపై లోక్‌సభలో రాహుల్‌గాంధీ ఫైర్




లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై రాహుల్‌గాంధీ ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజలకు తాము అభయముద్ర గురించి చెబుతుంటే.. ప్రభుత్వం మాత్రం వారి బొటనవేళ్లను నరుకుతామంటోందని వ్యాఖ్యానించారు. ఏకలవ్యుని బొటనవేలు తీసుకుని ద్రోణుడు అతడిని విలువిద్యకు దూరం చేసినట్లే.. ప్రభుత్వం ప్రజలను అభివృద్ధికి దూరం చేస్తోందనే ఉద్దేశంతో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'సైన్యంలోకి అగ్నివీర్ వ్యవస్థను ప్రవేశపెట్టినప్పుడే మీరు దేశ యువత బొటన వేళ్లను నరికేశారు. ఏకంగా 70 పరీక్షల పేపర్ లీకేజీలు జరిగినప్పుడే మీరు దేశ యువత బొటన వేళ్లను తెగగొట్టారు. ఇప్పుడు కూడా మీరు ఢిల్లీ బయట దేశ రైతులపై టియర్ గ్యాస్ ప్రయోగిస్తున్నారు. లాఠీచార్జి చేస్తున్నారు. రైతులు మిమ్మల్ని కనీస మద్దతు ధర కల్పించమని కోరుతున్నారు. తమ పంటకు తగ్గ ధర కావాలని డిమాండ్ చేస్తున్నారు. కానీ మీరు మాత్రం అదానీ, అంబానీలకు లాభాలు కట్టబెట్టి రైతుల బొటన వేళ్లను నరికేశారు' అని రాహుల్ గాంధీ సభలో ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'మేం దేశ ప్రజలకు అభయముద్ర గురించి చెబుతున్నాం. భయం వద్దు, ధైర్యంగా ఉండాలంటూ అభయమిస్తున్నాం. మీరు మాత్రం వారి బొటన వేళ్లను నరికేస్తాం అంటున్నారు. మీకూ, మాకు ఉన్న తేడా అదే' అని రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. రాహుల్‌గాంధీ ప్రసంగిస్తున్నంత సేపు కాంగ్రెస్ సభ్యులు బల్లలు చరుస్తూ కనిపించారు. శుక్రవారం తొలిసారి లోక్‌సభలో ప్రసంగించిన ప్రియాంకాగాంధీ కూడా ప్రభుత్వ తీరును ఎండగడుతూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.



## అద్వానీకి ఐసీయూలో చికిత్స నిలకడగా ఆరోగ్యం

బీజేపీ అగ్ర నేత అద్వానీ మరోసారి అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను ఢిల్లీలోని అపోలో హాస్పిటల్‌లో చేర్పించారు. ఆయన డాక్టర్ వివేక్ సూరి పర్యవేక్షణలో ఉన్నారని, ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని అపోలో వెల్లడించింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, అద్వానీని రెండు రోజుల క్రితమే ఈ దవాఖానలో చేర్పించినట్లు తెలుస్తున్నది.



## హోదాను బట్టి బెయిల్ ఇవ్వలేం మాజీ మంత్రి కేసులో సుప్రీంకోర్టు స్పష్టీకరణ

మంత్రి అయినంత మాత్రాన బెయిల్ మంజూరు చేసే విషయాన్ని ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. పశ్చిమ బెంగాల్ మాజీ మంత్రి పార్థ ఛటర్జీ బెయిల్ పిటిషన్‌ను శుక్రవారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ధర్మాసనం విచారించింది. 'బెయిల్‌ను తిరస్కరించడానికి నిందితుడి అధికారిక హోదా కారణం కాకూడదు. ఇదే సమయంలో బెయిల్ మంజూరు చేసేందుకు హోదాను ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకోవడమూ కుదరదు. న్యాయబద్ధంగా విధులు నిర్వర్తించే క్రమంలో అధికారిక హోదాలు, స్థాయికి సంబంధం ఉండదు' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.




## ఢిల్లీ స్కూళ్లకు మళ్లీ బాంబు బెదిరింపులు నేర రాజధానిగా మారిందని కేజ్రీవాల్ విమర్శ

దేశ రాజధాని ఢిల్లీలో స్కూళ్లకు బాంబు బెదిరింపులు రావడం నిత్యకృత్యంగా మారింది. శనివారం నగరంలోని 6 స్కూళ్లకు ఈ-మెయిల్స్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయని అగ్నిమాపక శాఖ అధికారులు మీడియాకు తెలిపారు. పోలీసులు, డాగ్ స్క్వాడ్‌లతో నిర్వహించిన సెర్చ్ ఆపరేషన్‌లో ఎలాంటి అనుమానిత వస్తువులు లభించలేదని, బాంబు బెదిరింపులు నకిలీవిగా తేల్చారు. పాఠశాలలకు నకిలీ బాంబు బెదిరింపులు రావటం ఈవారంలో మూడోసారి. దక్షిణ ఢిల్లీలోని వసంత్ కుంజ్ ప్రాంతంలో తాను చదువుకుంటున్న స్కూల్‌కు ఈ-మెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు పంపినందుకు ఓ విద్యార్థిని శనివారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విద్యార్థికి కౌన్సెలింగ్ నిర్వహించి, అతడి తల్లిదండ్రులను హెచ్చరించారు. కాగా, బాంబు బెదిరింపులపై ఆప్ నాయకుడు అరవింద్ కేజ్రీవాల్ తాజాగా స్పందించారు. నగరంలో నెలకొన్న శాంతిభద్రతలపై ప్రజలంతా ఆందోళన చెందుతున్నారని, ఢిల్లీ నేరాలకు రాజధానిగా మారిందని విమర్శించారు.



## రాజ్యాంగ రూపకల్పనలో ఆర్ఎస్ఎస్ పాత్రేంటి?

భారత రాజ్యాంగం 75వ వార్షికోత్సవాల సందర్భంగా లోక్ సభలో రెండో రోజు శనివారం కూడా వాడి వేడి చర్చ జరిగింది. డీఎంకే ఎంపీ ఏ రాజా మాట్లాడుతూ.. రాజ్యాంగ ప్రవేశికలో లౌకికవాదం, సామ్యవాదం పదాలను చేర్చి ఉండకపోతే, బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చేసి ఉండేదని ఆరోపించారు. రాజ్యాంగ రూపకల్పనలో ఆరెస్సెస్, హిందూ మహా సభ పాత్ర ఏమిటో చెప్పాలని అన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. రాజ్యాంగంలో భారతీయత లేదని సావర్కర్ అన్నారని గుర్తు చేశారు. రాజ్యాంగాన్ని పరిరక్షించడం గురించి మాట్లాడుతున్న బీజేపీ తన సుప్రీం లీడర్‌ను అవమానిస్తున్నదని వ్యాఖ్యానించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ చర్చకు బదులిస్తూ, భారత దేశ ప్రాచీన ప్రజాస్వామిక మూలాలు ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని చెప్పారు. మన ఐక్యతకు ప్రాతిపదిక మన రాజ్యాంగమేనన్నారు. నెహ్రూ కుటుంబం రాజ్యాంగాన్ని మార్చాలనే ఆలోచనకు బీజం వేసిందని ఆరోపించారు.



## తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి

### కామన్ డైట్ మెనూ ప్రారంభ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల, డిసెంబర్ -14**

తల్లిదండ్రుల కలలను విద్యార్థులు సాకారం చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పేర్కొన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్న బోనాలలోని టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్ లో శనివారం చేపట్టిన కామన్ డైట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యాలయం ఆవరణలోని కిచెన్, స్టోర్ రూం, తరగతి గదులు పరిశీలించారు. కిచెన్, స్టోర్ రూంలోని ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సమావేశమయ్యారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు అలరించాయి. అలాగే నూతన డైట్ మెనూ ప్రారంభించి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులకు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లోనూ రాణించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఎస్ సీడీఓ విజయ లక్ష్మి, గురుకుల కో ఆర్డినేటర్ థెరిసా, తహసిల్దార్ ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.




## ఆశా వర్కర్ల బస్సు జాతాను విజయవంతం చేయండి

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల డిసెంబర్ 14**

ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం బి.వై. నగర్ లోని కామ్రేడ్.. అమృత్ లాల్ శుక్లా కార్మిక భవన్ సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బదవేని మంజుల అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో ఆశ వర్కర్ల సమస్యలపై రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న ఆశా వర్కర్ల బస్సు జాత జిల్లాలో విజయవంతం కోసం చర్చించి నిర్ణయాలు చేయడం జరిగింది సమావేశం అనంతరం జాత కరపత్రాలు , పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం 18,000 ఫిక్స్ వేతనం నిర్ణయించాలని , పీఎఫ్ , ఈఎస్ఐ , ఉద్యోగ భద్రత కల్పించి ఆశాలకు పని భారం తగ్గించాలని ఇన్సూరెన్స్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రమోషన్ తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్లతో డిసెంబర్ 15 నుండి 31 వరకు ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త బస్సుజాత చేపట్టడం జరుగుతుందని ఈ బస్సు జాత డిసెంబర్ 18వ తేదీ సిరిసిల్లకు చేరుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా డిసెంబర్ 18 బుధవారం రోజున ఉదయం 10 గంటలకు సిరిసిల్ల అంబేద్కర్ చౌక్ వద్ద సభ ఏర్పాటు చేయడం జరిగిందని బస్సు జాతా సందర్భంగా జరిగే సభలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని పీహెచ్ ఆశా వర్కర్లు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు భారతి , గాయత్రి , చంద్రకళ , పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యతో పాటు పౌష్టికాహారం తప్పనిసరి: డిప్యూటీ కలెక్టర్

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల తంగళ్ళపల్లి డిసెంబర్ 14**

తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతనంగా తీసుకువచ్చిన కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవ వేడుకని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలకి ముఖ్య అతిథిగా డిప్యూటీ కలెక్టర్ రాధా భాయి హాజరయ్యారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన ప్రారంభించారు. విద్యార్థినులకు అందించే పౌష్టికాహార మెనూ ని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. డిప్యూటీ కలెక్టర్ రాధాబాయి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మూడవ తరగతి నుండి పీజీ స్థాయి వరకు గల హాస్టల్స్ రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివే విద్యార్థులకై డైట్ చార్జీలను 40% కి పెంచారని, గతంలో ఈ చార్జీలు1500గా ఉండేవని ప్రస్తుతం 2100 కు పెరిగాయని తెలిపారు. అలాగే కాస్మోటిక్ చార్జీలను గతంలో లేని విధంగా 200% కంటే ఎక్కువగా పెంచారనీ దీనితో గతంలో 75 రూపాయలుగా ఉండే కాస్మోటిక్ ఛార్జ్ 275 రూపాయలకు పెరిగాయని తెలియజేశారు. విద్యార్థులు శారీరకంగా మానసికంగా బలంగా ఉండాలంటే పౌష్టికాహారం తప్పనిసరి అని గుర్తించిన ప్రభుత్వం రాగి జావా, పల్లిపట్టి, మునగాకు పప్పు, మటన్ వంటి పౌష్టికాహారాలతో మెనూ సిద్ధం చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రెహనా ఇఫ్ఫత్ మాట్లాడుతూ విద్యార్థుల ఎదుగుదలకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికరమైన ఆహారం కూడా అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని కళాశాలలోనే సహపంక్తి భోజనాలు చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# అన్ని హాస్టల్లో ఒకే ఒకే తరహా భోజనం

### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

### కామన్ డైట్ మెనూ ప్రారంభం

### విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల/ రుద్రంగి, డిసెంబర్ -14**



ప్రభుత్వానికి చెందిన అన్ని హాస్టళ్లలో విద్యార్థులందరికీ ఒకే తరహా భోజనం అందించే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న న్యూ కమాన్ డైట్ కార్యక్రమాన్ని వేములవాడ పట్టణంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ స్కూల్(గర్ల్స్ మానాల) లో రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంట గది, బియ్యం కూరగాయలను పరిశీలించారు. అనంతరం పాఠశాలలో కామన్ డైట్ మెనూ ను ప్రారంభించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి సరదాగా నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పక్షాన సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా గురుకులాల్లో చదువుతున్న ఎస్సి ఎస్టీ బీసీ మైనారిటీ హాస్టల్ లలో బలమైన ఆహారాన్ని అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రులు ,ఎమ్మెల్యేలు ఈరోజు హాస్టల్ లలో సందర్శిస్తున్నారని వివరించారు. గురుకులాల్లో చదువుతున్న 8 లక్షల మంది బలమైన ఆహారం అందించాలని నిపుణులైన డాక్టర్ ల సమక్షంలో డైట్ మెనూ ఏర్పాటు చేసుకుంటున్నా మని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గురుకాల్లో ఒకే రకమైన డైట్ ను నేడు ప్రారంభం చేశామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఒక పండుగ వాతావరణం లో నేడు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది..మన ఇంట్లో పిల్లలకు ఏ విదంగా ఆహారం అందిస్తున్నామో ప్రజా ప్రభుత్వంలో గురుకులల్లో పిల్లలకు నాణ్యమైన ఆహారం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పిల్లలు దాగివున్న ప్రతిభను గుర్తించి వారిని ఉన్నత శిఖరాలు అధిరోహించేలా ప్రోత్సాహం అందించాలని కోరారు. పాఠశాలలోనే 15 మంది విద్యార్థులకు ఒక గ్రూపుగా తీసుకొని వారి ఏ సబ్జెక్టుల వారీగా రివ్యూలు నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్రంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తుందన్నారు. గతంలోనే ఐటిఐ లను ఏటీసీలుగా అప్డేట్ చేయడం జరిగిందని గుర్తు చేశారు. త్వరలోనే 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని వెల్లడించారు. విద్యార్థులను సరిగా పట్టించుకోకుండా బాధ్యత రహితంగా ప్రవర్తిస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ప్రజా ప్రభుత్వంలో గురుకులాల్లోని పిల్లలను తమ ఇంటి పిల్లలుగా భావించి వారికి పౌష్టికారమైన ఆహారం నాణ్యమైన భోజనం అంద చేయడం జరుగుతుందని వివరించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా విద్యాలయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితో గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీలు 200 శాతం కాస్మొటిక్ చార్జీలు పెంచామని వెల్లడించారు. గతంలో మూడు నుంచి ఏడవ తరగతి వరకు రూ. 950 డైట్ చార్జీలు ఉండగా, నేడు రూ. 1330గా ,8 నుంచి 10 వ తరగతి వరకు రూ. 1100 ఉండగా నేడు రూ. 1540, ఇంటర్ నుండీ పీజీ వరకు రూ. 1500 ఉండగా నేడు రూ. 2100 ప్రభుత్వం పెంచిందని తెలిపారు. గతంలో ఉన్న కాస్మోటిక్ చార్జీలను మూడు నుంచి ఏడవ తరగతి వరకు కాస్మోటిక్ చార్జీలు 55 ఉండగా నేడు 175గా ,8 నుండి 10 వ తరగతి వరకు 75 ఉండగా నేడు 275 కు పెంచడం జరిగిందన్నారు రాబోయే కాలంలో ఆరోగ్యంగా ఉంటూ మానసికంగా బలంగా ఉంటూ తెలంగాణ అభివృద్ధిలో మీరంతా భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం రాగానే 2 లక్షల రూపాయల రుణమాఫీ చేశాం.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500కి గ్యాస్ అందిస్తున్నామని వివరించారు. ఇప్పటి వరకూ 120 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారాని వెల్లడించారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం.. కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్నామని తెలిపారు. మన ప్రాంతంలో రుద్రంగి మండల కేంద్రానికి నూతన ఏటీసీ సెంటర్ మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఏటీసీల్లో చదివిన విద్యార్థులకు భవిష్యత్తులో స్కిల్స్ పెంపొందించడంతోపాటు ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి,తహసిల్దార్ మహేశ్, సీఐ వీరప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేశ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కానికరపు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉత్సాహంగా సాగిన ఫ్రెండ్లి పోలీస్ క్రికెట్ మ్యాచ్

**ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల డిసెంబర్ 14**

క్రీడలలో పాల్గొనడం ద్వారా స్నేహభావం పెంపొందుతుందని, పని ఒత్తిడి నుండి కొలుకోవడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ రోజు సిరిసిల్ల పట్టణ పరిధిలోని బైపాస్ ప్రాంతంలో ఉన్న మైదానంలో జిల్లా పోలీస్ అధికారులు రెండు టీమ్ ల గా ఏర్పడగా రెండు టీమ్ ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ ఉత్సాహంగా సాగింది. ఈయొక్క ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను జిల్లా ఎస్పీ గారు ప్రారంభించారు. ఇరు జట్లకు జిల్లా ఎస్పీ గారు ,సిరిసిల్ల డిఎస్పీ నాయకత్వం వహించగా మొదటగా బ్యాటింగ్ చేసిన సిరిసిల్ల డిఎస్పీ టీం 15 ఓవర్లకు 4 వికెట్లు కోల్పోయి 109 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ గారి జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 4 వికెట్స్ ను కోల్పోయి 102 పరుగులు చేయడంతో సిరిసిల్ల డిఎస్పీ టీం విజయం సాధించింది. ఈయొక్క క్రికెట్ మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ SB ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ లభించడం జరిగింది. బెస్ట్ బ్యాట్స్ మెన్,బెస్ట్ బౌలర్ అవార్డ్ వేములవాడ ట్రాఫిక్ ఎస్.ఐ రాజుకి లభించడం జరిగింది.సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ... క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని నిత్యం బిజీగా ఉండే పోలీసులు కొంత సేపు ఆహ్లాదకరంగా గడిపారు అని అన్నారు. క్రికెట్ మ్యాచ్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రతి ఒక్కరికీ ఆటవిడుపు తో పాటు మంచి టీమ్ స్పిరిట్ వస్తుందని, మన యొక్క ఫిట్ నెస్ పైన ఒక కాన్ఫిడెన్స్ వస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం లో డీఎస్పీ లు చంద్రశేఖర్ రెడ్డి, మురళి కృష్ణ, సి.ఐ లు కృష్ణ,శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, sb సి.ఐ శ్రీనివాస్, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, ఎస్.ఐ లు ఆర్.ఎస్.ఐ లు పాల్గొన్నారు..

## 40 ఏళ్లుగా పూర్తికాని ముల్కనూర్ బస్టాండ్ పనులు

### 30 ఏళ్లుగా నిర్మాణంలో రెండు ప్లాట్ ఫామ్‌లు

**భీమదేవరపల్లి, డిసెంబర్ 14( ప్రజాతిర్పు విలేఖరి)**

40 ఏళ్లుగా ఈ బస్టాండ్ పనులు కొనసాగుతూనే ఉన్నాయి. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ బస్టాండు హనుమకొండ, సిద్దిపేట, కరీం నగర్, హైదరాబా దూకు ప్రయాణికులు వెళ్లేందుకు అణువుగా ఉంటుందని భావించి అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 1985 లో అప్పటి ఆర్టీసీ సంస్థ చైర్మన్ ఆరేటి కోటయ్య ఈ బస్టాండ్ ను ప్రారంభించారు. ప్రయాణికుల రద్దీని గమనించిన అధికారులు మరో రెండు ప్లాట్ఫాములను నిర్మించడానికి పిల్లర్లు వేసి మరిచి పోయారు. ఈ పిల్లర్లు నిర్మించి 30 ఏళ్లు గడుస్తున్నాయి భవిష్యత్తులో ప్రయాణికుల రద్దీని ఊహించిన అప్పటి అధికారులు ఈ పిల్లర్లు నిర్మించినప్పటికీ పనులు కొనసాగడం జాప్యం జరిగింది ఆనాటి నుండి ఇప్పటివరకు ఈ బస్టాండ్‌ను గమనించిన వారే



కరువయ్యారు ప్రస్తుతం ఈ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న శాసనసభ్యులు పొన్నం ప్రభాకర్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించడంతో బస్టాండ్ పనులు పూర్తయి చేస్తారని ఆశలు మండలంలోని ప్రజలలో చిగురుస్తున్నాయి.

## విద్యార్థుల ఆరోగ్యం, ఎదుగుదలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

### దూమల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో కామన్ డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 14**

ఒత్తిడి నుండి దూరం కావడానికి యోగా, మెడిటేషన్ అలవర్చుకోవాలని,విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ తరగతి గదులు కలియతిరిగి, విద్యార్థులతో ముచ్చటించి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....ప్రతి హాస్టల్లో ఒకే రకమైన భోజనం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు కామన్ డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. గతంలో ఉన్న డైట్ చార్జీలు 8 సంవత్సరాల తర్వాత 40 శాతం ప్రస్తుత ప్రభుత్వం పెంచిందని, కాస్మోటిక్ చార్జీలను 16 సంవత్సరాల తర్వాత 200 శాతం పెంచిందన్నారు. పాఠశాలలో చదివే విద్యార్థుల ఎదుగుదల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం అత్యంత శ్రద్ధ వహిస్తుదన్నారు. విద్యార్థిని విద్యార్థులు చిన్నతనంలోనే ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని వాటి సాధనకు నిరంతరం కష్టపడాలని సూచించారు. కష్టపడితే ఏదైనా సాధించవచ్చని అందరూ తమ లక్ష్యాలను చేరుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఒత్తిడి నుండి దూరం కావడానికి యోగ మెడిటేషన్ వంటివి అలవర్చు కోవాలి, విద్యార్థి దశలో సోషల్ మీడియా, గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలని, వాటి వలన జీవితాలు నాశనం అవుతాయన్నారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులు,వారి తల్లిదండ్రులతో కలిసి ఎస్పీ గారు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృదం, ఎల్లారెడ్డిపేట్ సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ రమాకాంత్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టికాహారం అందించేలా కామన్ డైట్ కార్యక్రమం.

## మంత్రి సీతక్క

### విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం.

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ డిసెంబర్ 14)**



రెసిడెన్షియల్ పాఠశాలలో చదివే విద్యార్థులకు పౌష్టికాహారం అందించే దిశగా ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం డైట్, కాస్మోటిక్స్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎమ్మెల్సీ దండే విట్టల్, శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ లతో కలిసి మంత్రి పాల్గొని, విద్యార్థులతో సహపంక్తి భోజనం చేశారు. పాఠశాలలోని స్టోర్ రూం ను సందర్శించి, కూరగాయలు, సరుకులు, ఆహార పదార్థాలను పరిశీలించారు. సన్నబియ్యం, విజయ డెయిరీ పాల నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రభుత్వపరంగా ఉచితంగా అందిస్తున్న యూనిఫామ్ లు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులు పరిశీలించి మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మంత్రి మాట్లాడుతూ, చక్కగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలలో నిలవాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని, ఉన్నత లక్ష్యాల దిశగా ముందుకు సాగాలన్నారు. అన్ని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు వీలుగా ప్రభుత్వం కామన్ డైట్ ప్లాన్ ను ప్రారంభించిందని తెలిపారు. వసతి గృహాలు, పాఠశాలల విద్యార్థుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలను, 200 శాతం కాస్మొటిక్ చార్జీలను పెంచడం జరిగిందన్నారు. తద్వారా పిల్లలకు పోషకాలతో కూడిన బలవర్ధక ఆహారం అందాలని, వారు మరింత మెరుగైన విద్యను అభ్యసించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని అన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటున్నామనే భావనను దరి చేరనివ్వకుండా ఏకాగ్రతతో చదువుకుని జీవితంలో స్థిరపడడం ద్వారా కన్నవారి కలలు నిజం చేయాలని, గురువులకు మంచి పేరు తేవాలని హితవు పలికారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచిందని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలను ఇకనుండి అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేస్తారని, కొత్త డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా? పరిశుభ్రతను పాటిస్తూ నాణ్యమైన ఆహార పదార్థాలు వినియోగిస్తున్నారా లేదా అన్నది పరిశీలిస్తారని అన్నారు. అనంతరం కడెం మండలం గంగాపూర్ వాగుపై 22 కోట్ల 15 లక్షలతో నూతనంగా నిర్మించనున్న వంతెన నిర్మాణానికి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ, వంతెన నిర్మాణానికి దశాబ్ద కాలంగా ఎదురుచూసిన గిరిజన ప్రజల కలను ప్రజా ప్రభుత్వం సహకారం చేసిందని అన్నారు. మారుమూల గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్న కళ్యాణి, డిఆర్డిఓ విజయలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## గురుకుల పాఠశాలలో నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నాం

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల/ ఇల్లంతకుంట డిసెంబర్ 14**

ప్రభుత్వ వసతి గృహాలలో మెస్ ,కాస్మోటిక్ చార్జీలు 40 శాతం ప్రభుత్వం పెంచడం పట్ల చైర్పర్సన్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం రోజు నుంచి పాఠశాలలో నాణ్యమైన భోజన సౌకర్యాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి అందించేందుకు ఆదేశాలు జారీ చేశారని, అదేవిధంగా అన్ని హాస్టల్లో 40 శాతం మెస్ చార్జీలతో, పాటుగా కాస్మోటిక్ చార్జీలను పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఇల్లంతకుంట మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఐ రెడ్డి చైతన్య మహేందర్ రెడ్డిలు తెలిపారు. శనివారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఐ రెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి స్థానిక తాసిల్దార్ ఎంఎ ఫారూఖ్ ఆధ్వర్యంలో సందర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యానికి పెద్దపీట వేస్తుందని, అదేవిధంగా హాస్టల్లో ఏ విద్యార్థిని కూడా ఇబ్బంది కలగకుండా అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామని, ప్రతిపక్షాలు ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలు ఎలాంటి వాస్తవం లేదన్నారు. విద్యార్థులు లక్ష సాధన తో చదివి ముందుకెళ్లాలని సూచించారు .విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడా రంగాల్లో, సామాజిక సేవలో కూడా ముందుండాలని సూచించారు. ప్రభుత్వం విద్యార్థులలో నైపుణ్యాన్ని వెలిగించేందుకు క్రీడలను ప్రోత్సహిస్తుందని గుర్తు చేశారు .అనంతరం విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వారి యొక్క సమస్యలను, తెలుసుకొని భోజనం ఏర్పాట్ల పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ ఫారూక్, పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి, ఆర్ ఐ షఫీ ,ఏఎంసి వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, ఏం సి డైరెక్టర్లు ,ఉపాధ్యాయ లు ఉన్నారు..

## ఎల్లారెడ్డిపేట కొత్త బస్టాండ్ కి ఎదురుగా తరచూ రోడ్డు ప్రమాదాలు

### తల్లి బిడ్డ విగ్రహం ఏర్పాటు చేయడం వల్లనే రెండు ప్రమాదాలు

### ఇప్పటివరకు వందల సంఖ్యలో ప్రమాదాలు

### పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 14**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట కొత్త బస్టాండ్ ఎదురుగా తల్లి బిడ్డ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో తరచూ రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని వాహనదారులు ఆరోపించారు. కొత్త బస్టాండ్ కి వచ్చి పోయే బస్సులకు పూర్తిగా రోడ్డుపై విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో కామారెడ్డి నుంచి వచ్చే వాహనాలు బస్సు డ్రైవర్లకు కనిపించగా బస్టాండ్లోకి వెళ్లే గ్రామంలో వచ్చే వాహనాన్ని బస్సులను ఢీకొట్టుకొని తీవ్ర గాయాలతో పాటు ప్రాణం నష్టం జరిగిందని వాహనదారులు తెలిపారు. ఇప్పటివరకు వందల సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు ఈ విగ్రహం వల్ల జరిగిన కనీసం ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే చొరవ తీసుకొని బస్టాండ్ ఎదురుగా ఉన్న తల్లి బిడ్డ విగ్రహాన్ని వెంటనే తొలగించాలని ఆర్ అండ్ బి అధికారులకు వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**బస్సును ఢీకొట్టిన ద్విచక్ర వాహనదారుడు**

ఎల్లారెడ్డిపేట కొత్త బస్టాండ్ కి ఎదురుగా ఓ ద్విచక్ర వాహనదారుడు ఆర్టీసీ బస్సును బలంగా ఢీకొట్టాడు. వీర్నపల్లి మండలం మద్దిమల గ్రామానికి చెందిన బానోతు ప్రకాష్ భార్య కవిత రెండు సంవత్సరాల కుమారుడు శివాలు ద్విచక్ర వాహనంపై సిరిసిల్ల వెళ్తున్నారు. ఆర్టీసీ బస్టాండ్ లోకి వెళ్తున్న బస్సును అతివేగంతో అజాగ్రత్తగా ఆ బస్సును ప్రకాష్ ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ప్రకాష్ మోకానికి బలమైన గాయాలు కాగా కవిత వెడమ భుజం విరిగిపోగా కుమారుడు శివకు స్వల్ప గాయాల య్యాయి. స్థానికులు వెంటనే పక్కనే ఉన్న ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.







## తెలంగాణ సంపదను మీరైనా కాపాడండి ...!

### భద్రాచలం పట్టణ ప్రజల ఆవేదన

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, డిసెంబర్ 14**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మండల శివారులో ఉన్నటువంటి కొల్లుగూడెం ఇసుక ర్యాంపు ఇంకా మొదలవకపోవడం వలన ఇసుక అక్రమ రవాణా చేసే దుండగులకు అడ్డాగా మారింది. రాత్రిపూట పదిన్నర నుంచి తెల్లవారుజామున దాకా పట్టణ ప్రజలకు నిద్ర లేకుండా చేస్తూ టాక్టర్ ల మోతకు రోడ్డు మీదకి వస్తున్న మూగ జీవాలను కూడా హింసించుకుంటూ. తెల్లవారుజామున వాకింగ్ చేస్తున్న ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ 10 నుండి 100 ట్రిప్పులు దాకా ఇసుక అక్రమ రవాణాలను జరపడం జరుగుతుంది. రాత్రి సమయంలో విధులు నిర్వహించే అధికారులను వారి చెప్పు చేతల్లో పెట్టుకుని ఒక్కొక్క ట్రాక్టర్ కి 1500 నుండి 2000 రూపాయలు మధ్యలో బేరం కుదిరించుకొని వారి దందాను సాఫీగా నడుపుకుంటున్నారు. ప్రధానమైన పాత్ర వి వి బ్రదర్స్ అని భద్రాచలంలో గుసగుసలు వినబడుతున్నాయి వీరికి ఏ అధికారి సహకరిస్తున్నారు వారి యొక్క వెంగిలి కూడుకి కక్కుర్తి ఎందుకు పడుతున్నారు...?మీకు గవర్నమెంట్ ఇచ్చే జీతాలు సరిపోవటం లేదేమో.. అని పట్టణ ప్రజలు చెవులు కోరుకుంటున్న. స్థానికంగా ఉన్న అన్ని శాఖల అధికారులు జిల్లాస్థాయి అధికారులు దీని గురించి తెలిసిన ఎందుకు పట్టించుకోవడం లేదు. ఈ పట్టికైనా పట్టించుకోని తెలంగాణ రాష్ట్ర ఆదాయం కి చిల్లు పడకుండా కాపాడే బాధ్యత నీ మీద ఎట్టకైనా ఉంది అంటూ ప్రజలు అధికారులను అడుగుతున్నారు. విలేకరులు కూడా దీనిపై ఎన్ని కథనాలు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన కూడా పట్టించుకోవట్లేదు నీకు తెలియకపోయినా సరే విలేకరులు మీకు విషయాలు చెప్పినప్పుడు ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని వెంటనే పట్టించుకోవాలని కోరుతున్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధనతో పాటు పౌష్టికాహారంతో కూడిన భోజనాన్ని అందించాలి..

### ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్.

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ డిసెంబర్ 14)**

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధనతో పాటు పౌష్టికాహారంతో కూడిన భోజనాన్ని అందించాలని, ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కోరారు. శనివారం బైంసా పట్టణంలోని రాహుల్ నగర్ మహాత్మ జ్యోతిబాపూలే (జామ్ గావ్) పాఠశాలలో భోజన మెనూ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధనా ఉండాలన్నారు. విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నదని, అందుకు తగిన విధంగా విద్యా ఫలితాలు ఉండాలన్నారు. పాఠశాలల్లో విద్యాభ్యాసం చేసి విద్యార్థులలో పౌష్టికాహారలోపం లేకుండా ఉండేలా మధ్యాహ్న భోజనంలో ప్రతీ రోజు పౌష్టికాహారంతో పాటు ప్రత్యేక మెనూను ప్రభుత్వం అమలు చేస్తున్నదని, దీంతో పాటు అంతేకాక చిక్కీలు కూడా అందిస్తున్నది, నిర్దేశించిన మెనూను ప్రతీ ప్రభుత్వ పాఠశాలలో తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. తాను తన నియోజకవర్గంలో వివిధ కార్యక్రమాలలో పాల్గొనే క్రమంలో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను తప్పనిసరిగా ఆకస్మికంగా తనిఖీ చేస్తానని, ఎక్కడైనా నిబంధనలు ఉల్లంఘించినట్లు తన పరిశీలనలో తేలితే సంబంధిత సిబ్బందిపై చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే హెచ్చరించారు. మధ్యాహ్న భోజన కిచెన్ ని పరిశీలించి వంట సరుకుల నాణ్యత, కోడిగుడ్ల పరిమాణం, చిక్కిలను, భోజనం నాణ్యత ను, కిచెన్ లో పరిశుభ్రతను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, తో పాటు వండిన ఆహారం పరిమాణంలను ప్రధానోపాధ్యాయులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఆహరం వండే విధానం, మెనూ ప్రకారం పిల్లలకు అందిస్తున్నారా లేదా అని కూడా పరిశీలించాలన్నారు. విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను కూడా తెలియజేయాలని, భోజనానికి ముందు చేతులు సబ్బుతో కడుక్కోవాలని తెలియజేస్తూ పరిశీలించాలన్నారు. అనంతరం తరగతి గదులను పరిశీలించారు. విద్యా కానుక కింద అందించిన బ్యాగ్ లు, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు అందరికీ అందాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను గురించి కూడా విద్యార్థులను స్థానిక ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. విద్యా శాఖాధికారులు కూడా తరచూ తమపరిధిలోని పాఠశాలలను ఆకస్మిక తనికి చేయాలనీ సూచించారు.

## పోలీస్ శాఖలో ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం పాత్ర కీలకం:.

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల డిసెంబర్ 14**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్మ్డ్ హెడ్ క్వార్టర్స్ ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ శనివారం రోజున వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా అర్మ్డ్ హెడ్ క్వార్టర్స్ లో సాయుధ ధళ పోలీసుల సమీకరణ కవాతుకి ముఖ్య అతిథిగా హాజరై గౌరవ వదనం స్వీకరించిన అనంతరం ఆర్మ్డ్ హెడ్ క్వార్టర్స్, ఆర్ఐ అడ్మిన్ కార్యాలయం,ఆర్ఐ హెూమ్ గార్డ్,రికార్డ్స్, బెల్లఫ్ ఆర్మ్స్, బీడీ టీమ్,డాగ్ స్క్వాడ్ లను ఆర్.ఐ ఎం టి ఓ కార్యాలయం తనిఖీ చేసిన ఎస్పీ.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ శాఖలో ఆర్మ్డ్ రిజర్వ్ పాత్ర కీలకంమని,ఆర్మ్డ్ సిబ్బంది ఆర్మ్డ్ డ్యూటీలే కాకుండా సివిల్ సిబ్బందికి సహాయంగా శాంతి భద్రతల పరిరక్షణలో విధులు చేస్తున్నారన్నారు.సిబ్బందికి ఏమైనా సమస్యలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావలన్నారు. క్రమశిక్షణ తో కష్టపడితేనే జీవితంలో ఉన్నత స్థానం లో ఉంటారన్నారన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, ఆర్.ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.



# వ్యవసాయ రంగంలో మరిన్ని పరిశోధనలు జరగాలి



## పలు బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శ

**ఎండపల్లి, డిసెంబర్ 14 : ( ప్రజా తీర్పు ప్రతినిధి )**

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండలం లోని కిషన్ రావు పేట గ్రామం లో ఇటీవల విద్యుత్ షాక్ తో మృతి చెందిన పిట్టల రాజమౌళి మృతి చెందగా,విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శనివారం రోజున వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే చెగ్యాం గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్త తిరుపతిరెడ్డి తల్లి లలితమ్మ,బిఆర్ఎస్ నాయకుడు ధనిశెట్టి గణేష్ గుండెపోటుతో మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించి, ప్రగాడ సానుభూతి తెలిపారు. అలాగే బాధిత కుటుంబాలను పార్టీ తరపున ఆదుకుంటామని భరోసాన్నిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఆయన వెంట వెల్గటూర్ ఏఎంసి మాజీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్,సతీష్, మెరుగు కొమురయ్య, జూపాక కుమార్, మూగల సత్యం, రామిల్ల సనీల్, ద్యావనపెల్లి ఎల్లయ్య, బోగె రాజయ్య, రంగు భూమయ్య, దస్తగిరి, లింగస్వామి,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షకు సంఘీభావం తెలిపిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి


**వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ డిసెంబర్ 14**

సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని కరీంనగర్ –అదిలాబాద్ –నిజామాబాద్ –మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు . శనివారం కరీంనగర్ జిల్లా కేంద్రం లో కలెక్టరేట్ వద్ద గత కొన్ని రోజులు గా తమ డిమాండ్లు పరిష్కరించాలని చేపట్టిన సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులకు రేవంత్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఎవరు ఆందోళన పడొద్దని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టు కుంటుందని , ఉద్యోగులందరికి న్యాయం జరిగే విధంగావారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.

## ఇందిరమ్మా కమిటీలను వెంటనే రద్దు చెయ్యాలి

### భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండల అధ్యక్షులు పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ డిమాండ్...

**(ప్రజా తీర్పు విలేకరి భీమదేవరపల్లి)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా తీసుకున్నా ఇందిరమ్మా ఇల్లు. పార్టీల కతీతంగా నిష్పక్షపాతంగా అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు అందాలంటూ డిమాండ్ చేసిన పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ బీజేపీ భీమదేవరపల్లి మండల అధ్యక్షులు. హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందాలని గత ప్రభుత్వ హయాంలో కేంద్ర ప్రభుత్వం ఆవాస్ యోజన పథకంలో బాగంగా తెలంగాణకు 2 లక్షల ఇళ్లను మంజూరు చేయగా కనీసం బి.ఆర్.ఎస్ రాష్ట్ర ప్రభుత్వం వాటి ఊసే తీయలేదంటూ, ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ప్రజా పరిపాలన ప్రభుత్వం అంటూ చెప్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులారా ఇప్పుడైనా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఆవాస్ యోజన పథకం ఇళ్లను ఇందిరమ్మ ఇళ్లగా చెప్పుకుంటున్నారు. ఇందిరమ్మ ఇల్లు అర్హులందరికీ ఇస్తామని ప్రకటించారు కానీ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ అంటూ ఏర్పాటు చేసినటువంటి పరిస్థితుల్లో పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవారికి ఇల్లు అందేనా లేదా కలగానే మిగులుతుందా. అంటూ వాపోయారు. ఇప్పటికైనా ఇందిరమ్మ ఇళ్ల కమిటీలను రద్దు చేసి ప్రభుత్వ అధికారుల ఆధీనంలోనే అర్హులైన పేదలను గుర్తించి ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందేలా చూడాలని భీమదేవరపల్లి భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పృథ్వీరాజ్ డిమాండ్ చేశారు.

## ట్రాఫిక్ పోలీస్ వాలంటీర్‌గా ఎంపికైన ట్రాన్స్ జెండర్

**ఎండపల్లి, డిసెంబర్ 14 : ( ప్రజా తీర్పు ప్రతినిధి )**



జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం లోని చర్లపల్లి గ్రామానికి చెందిన ట్రాన్స్ జెండర్ జుంజుపెల్లి శ్రీ ప్రేమ (సంజీవ్ కుమార్) ట్రాఫిక్ పోలీస్ వాలంటీర్ గా ఎంపిక య్యారు. సందర్భంగా శ్రీ ప్రేమ మాట్లాడుతూ ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన ట్రాఫిక్ పోలీస్ వాలంటరీ నోటిఫికేషన్ లో భాగంగా రాష్ట్రంలో ట్రాన్స్ జెండర్స్ సుమారుగా 300 మంది కలిసి దరఖాస్తు చేసుకోగా,అందులో 40 మందిమీ మాత్రమే ఎంపికయ్యామని తెలిపారు. ఇందులో భాగంగా నేను ట్రాఫిక్ పోలీస్ అసిస్టెంట్ వాలంటీర్ గా ఎన్నో ఇబ్బందులకు, ఒడిదుడుకులకు భరించి శిక్షణ పూర్తి చేసుకున్నాను. ప్రస్తుతం ట్రాఫిక్ పోలీస్ అసిస్టెంట్ వాలంటిర్ గా విధులు నిర్వహించబోతుండడం ఆనందంగా ఉందని ట్రాన్స్ జెండర్ శ్రీ ప్రేమ అలియాస్ (సంజీవ్ కుమార్) తెలిపారు.

## వ్యవసాయ కళాశాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, డిసెంబర్ 14**




రైతులకు వ్యవసాయపరంగా అన్ని విధాల మేలు జరిగేలా వ్యవసాయ విద్యలో మరిన్ని పరిశోధనలు చేపట్టాల్సిన అవసరం ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం అశ్వరావుపేటలోని ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ కళాశాల డైమండ్ జూబ్లీ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వ్యవసాయ కళాశాలలో సాగు చేస్తున్నటువంటి మియాజాకి మామిడి సాగును, ఇతర పంటల సాగును పరిశీలించారు. వ్యవసాయ కళాశాల ప్రిన్సిపల్ హేమంత్ చేపట్టే సాగు వినూత్న ప్రయోగాలు గురించి మంత్రికి వివరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వ్యవసాయ కళాశాల కేవలం విద్యార్థులకు బోధన అందించడం మాత్రమే కాకుండా రైతులకు ఉపయోగపడేలా వినూత్న రీతిలో సాగు చేయు పంటలు రైతులకు ఆదాయం వచ్చే పంటల సాగు చేపట్టాలన్నారు. అశ్వరావుపేటలో ఆనాటి ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు ఆలోచనలతో ఇక్కడ వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు అంకురార్పణ జరిగిందన్నారు. ఈ ఈ ప్రాంతంతో పాటు ఇక్కడ రైతాంగాన్ని వ్యవసాయపరంగా మరింత ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఇక్కడ వ్యవసాయ కళాశాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా దేశవ్యాప్తంగా ప్రసిద్ధి పొందిందని, 35 ఏళ్ల ప్రస్థానంలో 2,500 మంది వ్యవసాయ విద్యార్థులు ఇక్కడ నుంచే తయారయ్యారని గుర్తు చేశారు. ఇక్కడ నుంచి బయటకు వెళ్తున్న విద్యార్థులు వ్యవసాయ పరమైన రంగాల్లో రైతులకు అవగాహన కల్పిస్తూ అండగా నిలవాలని సూచించారు. వ్యవసాయ కళాశాల నా చిరకాల కలల పంట అని ఇతర వ్యవసాయ కళాశాలలకు దీటుగా ఈ కళాశాలను తీర్చిదిద్దడమే తన చిరకాల వాంఛ అని అన్నారు. దీనికోసం కళాశాల పూర్తిస్థాయి అభివృద్ధి కోసం అధికారులు ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. పంటలకు వాల్యూయేటెడ్ రావాలంటే ప్రాసెసింగ్ ప్లాంట్లను ఎక్కువ సంఖ్యలో నెలకొల్పాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం పామాయిల్ మొక్కల నుంచి బై ప్రొడక్ట్స్ పరిశోధనలు విస్తృతంగా జరగాలని ఆయన అన్నారు. భవిష్యత్తులో కలెక్టర్, ఎస్పీల కంటే పామాయిల్ రైతులు ఎక్కువ ఆదాయాన్ని రాబట్టే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం వరి పంటలో నెంబర్ వన్ గా నిలుస్తోందని ప్రభుత్వం వరి రైతులను మరింతగా ప్రోత్సహిస్తూ ప్రస్తుతం బోనస్ ను సైతం అందిస్తుందని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేలా అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అశ్వరావుపేట కళాశాలలో ఆధునిక మౌలిక వసతుల కల్పనకు పూర్తి బాధ్యత తనదేనని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు..అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ మాది ఒక రైతు కుటుంబం అని అన్నారు.1989లో గొప్ప సంకల్పంతో ఈ వ్యవసాయ కళాశాలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో ఆనాడు ప్రారంభించి, ఎంతోమంది గొప్ప గొప్ప శాస్త్రవేత్తలను తయారుచేసిందన్నారు. వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఆ శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకొని నూతన పద్ధతుల ద్వారా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరచాలన్నారు.అశ్వరావుపేట నియోజకవర్గం లో వ్యవసాయ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు ములకలపల్లి మండలంలో ఫ్యాక్టరీ స్థాపనకు కృషి చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కోరారు. ఈ సందర్భంగా చెట్ల యొక్క ప్రాముఖ్యత తెలిపే పాటను పాడి విద్యార్థుల్లో ఉత్సాహాన్ని పెంపొందించారు. నిజమైన రాజు అంటే రైతేనని, సామ్రాజ్యం అంటే పంట అని అన్నారు.లి వ్యవసాయంలో సామ్రాజ్యం అంటే వరి పంట దేనని మేము నూతనంగా మునగ సామ్రాజ్యం నెలకొల్పటానికి ప్రయత్నిస్తున్నామన్నారు. ప్రస్తుతం వ్యవసాయంలో సాగు విస్తీర్ణం తగ్గుతుందని, భూమాత నుండి మనం పంటను తీసుకుంటున్నాం కానీ, కృత్రిమంగా ఉపయోగించు ఎరువులు, పురుగు మందులు వల్ల ప్రజల ఆరోగ్యానికి హాని భూసారం కూడా తగ్గుతుందని తెలిపారు. వ్యవసాయ కళాశాలలో విద్యార్థులు సేంద్రియ ఎరువులపై దృష్టి పెట్టి వ్యవసాయ రంగా అభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు.ఐ టి టి ఏ పి ఓ రాహుల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సాగు విస్తీర్ణం తగ్గుతుందన్నారు. వ్యవసాయ రంగం మీదనే మానవ మనుగడ ఆధారపడి ఉంటుందన్నారు. ప్రతి ఒక్క ఊరులో మిల్లెట్స్ ద్వారా తయారు చేసే ఆహారానికి ప్రస్తుతం ప్రజలు ఇష్టపడుతున్నారు. అశ్వరావుపేట అనేది ఆయిల్ ఫామ్ కి కేంద్రంగా ఉందన్నారు. వ్యవసాయ రంగంలో వినూత్నమైన ప్రయోగాల ద్వారానూతన వంగడాల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాలు వ్యవసాయ కళాశాల ద్వారా కల్పించాలన్నారు.వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి గోపి, డాక్టర్ రాజిరెడ్డి హార్టికల్చర్ వైస్ ఛాన్సర్, పాల్వంచ డిఎస్పి సతీష్ బాబు వ్యవసాయ కళాశాల పూర్వ విద్యార్థులు, వ్యవసాయ కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కామన్ డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల ముస్తాబాద్ డిసెంబర్ 14**



ముస్తాబాద్ మండలం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో హాస్టల్ విద్యార్థులకు అందించే డైట్ చార్జీల పెంపు, కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఏఎంసీ చైర్మన్ స్థానిక తహసిల్దార్ పేరెంట్ కమిటీ చైర్మన్ పసుల వెంకటి లు ప్రారంభించారు.పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థుల సాంస్కృతిక శాఖ కార్యక్రమాలు కళ్లకు కట్టుకునేలా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ వెంకట్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మంచి నాణ్యమైన భోజనం అందించాలని,ఉద్దేశంతో కామన్ డైట్ మెనూ, డైట్ చార్జిలను పెంచడం జరిగిం దన్నారు.గతంలో ఉన్న డైట్ చార్జీలతో పోల్చుకుంటే 40% శాతం పెంచడం జరిగిందనారు.గత ప్రభుత్వ హయాంలో విద్యావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి అన్ని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నారు.విద్యార్థుల వసతి గృహాల సమస్యలు, అద్దె భవనాల సమస్యలు, ఉపాధ్యాయుల ప్రమోషన్లు ట్రాన్సఫర్లు అన్ని సమస్యలను పరిష్కరించే విధంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను ప్రోత్సహించి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే మా ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు.ఎంతోమంది ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు నేడు రాష్ట్రంలో దేశంలో ఉన్నత స్థానంలో ఉన్నారు.నేను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఈ స్థాయిలో ఉన్నానని గర్వపడ్డారు. ప్రభుత్వం పాఠశాలలో విద్య ఒక్కటే కాకుండా పిల్లలకు మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాటానికి ఆటల్లో కూడా ఉత్సాహంగా ఉన్నవారిని ప్రోత్సహిస్తామని తెలిపారు.ప్రజా ప్రభుత్వం పేద విద్యార్థులకు ఇంత మంచి అవకాశాలు కల్పిస్తున్నందున వారి తల్లిదండ్రులు కూడా అన్నిరకాలుగా సహకరించాలని కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఏ ఎం సి చైర్మన్, తాసిల్దార్ సురేష్, పేరెంట్ కమిటీ చైర్మన్ పసుల వెంకటి, ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థి తల్లిదండ్రులు భోజనం చేశారు.

## పద్మనాయక వెలమ సంఘం ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ

**తాండ్ర శరత్ రావు - కరీంనగర్, డిసెంబర్ 14**

కరీంనగర్ పట్టణంలోని ముకరంపుర లో గల పద్మనాయక కల్యాణ మండపంలో శనివారం రోజున పద్మనాయక వెలమ సంఘం కరీంనగర్ వారి ఆధ్వర్యంలో వెల్మ సామాజిక వర్గానికి చెందిన 65 మంది నిరుపేద కుటుంబాల విద్యార్థినీ విద్యార్థులకు, సుమారు 3 లక్షల 18 వేల రూపాయల విలువ గల చెక్కులను వారి ఉన్నత చదువులకై, విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మనాయక వెలమసంఘం కరీంనగర్ అధ్యక్షులు జువ్వాడి వేణు గోపాలరావు, ప్రధాన కార్యదర్శి చీటీ ప్రకాశరావు, ఉపాధ్యక్షులు గండ్ర సంపత్ రావు , సంయుక్త కార్యదర్శి భూపతి రావు, కోశాధికారి భీమ్ రావు, కార్యవర్గ సభ్యులు... అనిల్ కుమార్, శంకర్ రావు, మోహన్ రావు, సంపత్ రావు, మాధవరావు, రాజగో పాల్ రావు, వేణుగోపాలరావు, సుధాకర్ రావు, అశోక్ రావు, గీత మంజుల మరియు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు



## బాధితురాలికి ఫోన్‌ను అప్పగించిన బాలానగర్ పోలీసులు..!

**కూకట్పల్లి, డిసెంబర్ 14(ప్రజాతీర్పు)**

శుక్రవారం అమీర్పేట్ నుండి బాలానగర్ కి రాపిడో ఆటోలో ప్రయాణించిన మహిళా తన మోటారోళ్ల ఏడ్జి 50 ఫోన్ ని తెలియకుండా ఆటోలో మర్చిపోయింది, తర్వాత గమనించిన బాధిత మహిళా మీనా వెంటనే బాలానగర్ పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలి ఫిర్యాదు పై స్పందించిన క్రైమ్ పోలీసులు ఆనంద్ అతని బృందం రాపిడో కాల్ సెంటర్ సహకారంతో ఓ గంట వ్యవధిలో చక్కచక్యంగా వ్యవహరించిన ఆటో ను గుర్తించి బాధిత మహిళాకు తన మొబైల్ ని బాలానగర్ పోలీసులు అప్పగించారు. కొద్ది గంటల వ్యవధిలోనే మొబైల్‌ను తిరిగి అందించడంపై ఆ మహిళతో పాటు కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఫోన్ ఆచూకీ కోసం కృషి చేసిన బాలానగర్ క్రైమ్ కానిస్టేబుళ్లు ఆనంద్, కృష్ణ ను సీఐ నర్సింహా రాజు అభినందిచారు. ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లైతే ఐ ఎం ఈ ఐ వివరాలు, బాధితుడి ఆధార్ కార్డ్ జిరాక్స్ ఇస్తే మొబైల్ ఫోన్ ఆచూకీ తెలుసుకొని భాధితులకు అందజేస్తామని, భాదితులు పోలీస్ స్టేషన్ కి రాలేకపోయే పరిస్థితిలో ఉంటే సి ఐ ఈ ఆర్ పోర్టల్ లో లేదా మీసేవలో కూడా అప్లై చేసుకోవచ్చునని ఈ సందర్భంగా సీఐ తెలిపారు.



# పోరాట ఓనమాలను నేర్పిన మన్యం ముద్దుబిడ్డ బండారు చంద్రరావు..!

## సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, డిసెంబర్ 14**



దోపిడీకి గురవుతున్న ఆదివాసి బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఉద్యమాల ఓనమాలను దిద్దిన మన్యం ముద్దుబిడ్డ బండారు చంద్రరావు అని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. శనివారం సిపిఐఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అమరజీవి బండారు చంద్రరావు 39వ వర్ధంతి సభలో కనకయ్య మాట్లాడుతూ 1978 ఎమర్జెన్సీ నిర్బంధాన్ని సైతం ఎదుర్కొని ఈ ప్రాంత ప్రజల కోసం ఉద్యమాలను నిర్వహించిన చంద్రరావు, భీష్మారావు లపై అక్కస్సుతో నరంతక నక్సలైట్లు కాపు కాసి 1985 సంవత్సరం నవంబర్ 5వ తారీఖున పూర్వపు భద్రాచలం డివిజన్ లోని విఆర్ పురం మండలం జీడిగుప్ప వద్ద కాపు కాసి నరికారని ఆ దాడిలో భీష్మ రావు అక్కడి కక్కడే మృతిచెందగా 38 రోజులపాటు మృత్యువుతో పోరాడి బండారు చంద్రరావు డిసెంబర్ 13న అమరు డయ్యారని గుర్తు చేశారు. భౌతికంగా చంద్రరావు మన మధ్య లేకపోయినా ఆయన నేర్పిన ఉద్యమ పాఠాలు ఈ ప్రాంత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉన్నాయని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో బండారు చంద్రరావు పేరుమీద మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు పార్టీ సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు.

**అమరవీరుల త్యాగఫలమే భద్రాచల నియోజవర్గ అభివృద్ధి..... : యలమంచి రవికుమార్**

ఈ ప్రాంత ప్రజల కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా విడిచిన అమరవీరుల త్యాగ ఫలితంగానే ఈరోజు భద్రాచలం నియోజవర్గం అభివృద్ధి చెందిందని సిపిఐ ఎం సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్ పేర్కొన్నారు. బండారు చంద్రరావు 39 వ వర్ధంతి సభకు రవికుమార్ హాజరై మాట్లాడారు. కుటుంబాల కంటే ప్రజలే ముఖ్యమని నమ్మి ఈ ప్రాంత ప్రజల కోసం తుది శ్వాస విడిచే అంతవరకు బండారు చంద్రరావు యలమంచి సీతారామయ్య టీవీఆర్ చంద్రం బివిస్ రామయ్య శ్యామల వెంకటరెడ్డి బత్తుల భీష్మారావు వంటి నాయకులు ఉద్యమాలు నిర్మించారని గుర్తు చేశారు. కనీస మౌలిక వసతులు కూడా లేని రోజులలో ప్రజలను చైతన్య పరుస్తూ జమీందార్ గిరి, పెత్తందారులకు వ్యతిరేకంగా కూలిపోరాటాలు, ఆదివాసీల పోరాటాలు నిర్వహించి మన్యం అభివృద్ధికి బాటలు వేశారని అటువంటి అమరుల త్యాగాలతో నిర్మితమైన సిపిఐఎం పార్టీ ప్రస్తుతం కష్ట కాలంలో ఉన్నప్పటికీ తిరిగి పుంజుకొని భద్రాచలం గడ్డపై ఎర్రజెండాను ఎగిరేయటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ నియోజక వర్గం కోసం త్యాగాలు చేసిన అమరవీరుల చరిత్రలను నేటితరం యువతకు తెలియజేస్తూ పార్టీని పునర్మించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని ఈ సందర్భంగా రవికుమార్ పిలుపునిచ్చారు. చంద్రరావు 39వ వర్ధంతి సభకు పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షత వహించగా పార్టీ జెండాను ఎలమంచి రవికుమార్ ఆవిష్కరించగా రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు జివిస్ శంకర్రావు, చంద్రరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, ఎర్రంశెట్టి వెంకటరామారావు, పారిల్లి సంతోష్ కుమార్, డి సీత లక్ష్మి, సీనియర్ నాయకులు బిబిజి తిలక్, పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి, చుక్క మాధవరావు,ఏ.రత్నం,ధనకొండ రాఘవయ్య, అజయ్ కుమార్, సంద్ర భూపేంద్ర ,నకరికంటి నాగరాజు, కనకశ్రీ , కుంజ శ్రీనివాస్ కోరాడ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.





## భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా నూతన కార్యవర్గం

### అధ్యక్షులుగా పసుల శ్రవణ్, కార్యదర్శిగా తొర్తి శ్రీనివాస్

**వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ డిసెంబర్ 14**

భారత్ మజ్దూర్ సంఘ్ కరీంనగర్ జిల్లా నూతన కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు. శనివారం బిఎమ్ఎస్ కరీంనగర్ జిల్లా కార్యాలయంలో ముఖ్య నాయకులు,కార్యకర్తల సమావేశం జరిగింది . సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు కలాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో అసంఘటిత రంగ కార్మికుల సంఖ్య అధికంగా ఉంటుందని, ప్రతి కార్మికునికి బిఎంఎస్ నాయకులు అండగా ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. అనంతరం ప్రస్తుత జిల్లా కార్యవర్గంను రద్దు చేస్తూ, నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లాఅధ్యక్షులు పసుల శ్రవణ్ ,ఉపాధ్యక్షులుగా నోముల ప్రసాద్ ,గోవిందుల సతీష్, నక్క అరుణ్ కుమార్, ఎం రమణయ్య , జిల్లా కార్యదర్శిగా తొర్తి శ్రీనివాస్ , సహాయ కార్యదర్శులుగా రామాంజనేయులు,దేవరనేని మహేందర్ రావు, తాటికొండ తిరుపతి ,కర్ణకంటి సత్యం ,కోశాధికారిగా పోతరవేణ కుమార్ యాదవ్ ,కార్యాలయ కార్యదర్శిగా మాడిశెట్టి సునీల్ కార్యవర్గసభ్యులుగా టి శివ రామ కృష్ణ, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ లతో నూతన కమిటీ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బిఎంఎస్ జాతీయ కార్యవర్గ సభ్యుడు సుధీర్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్, బీడీ మజ్దూర్ మహా సంఘ్ రాష్ట్ర కార్యదర్శి సిపివేరు కిష్టయ్య, బీడీ మజ్దూర్ మహా సంఘ్ జిల్లా కార్యదర్శి రేణికుంట శంకర్, కంది కొండాల్ రెడ్డి, సాగర్ పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 29 రాష్ట్ర ప్రభుత్వం పునర్ సమీక్షించాలి

### ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అన్యాయం

### మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పాల్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, డిసెంబర్ 14**

ఇటీవల తీసుకొచ్చిన జీవో 29 ను రాష్ట్ర ప్రభుత్వం పునర్ సమీక్షించాలని ఉద్యోగ నియమకాల్లో ఎస్సీ ఎస్టీ బీసీలకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజు అన్నారు. భద్రాచలం పట్టణ కేంద్రమైన అంబేద్కర్ సెంటర్ నందు జాతీయ మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లిమాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడిపోల్ రాజ్ పాల్గొని మాట్లాడుతూ జీవో నెంబర్ 29వ ఎస్సీ ఎస్టీ బీసీలకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో 100 ఉద్యోగాలు ఉంటే 50 ఉద్యోగాలు ఫస్ట్ మెరిట్ లిస్ట్ ద్వారా తీయడం జరుగుతుందని అన్నారు. మిగతా 50 లో ఎస్సీలకు 16 శాతం ఎస్టీలకు 11% బీసీలకు 25% పద్ధతుల్లో ఉద్యోగ నియమకాలు నియమించవారని పేర్కొన్నారు. ప్రస్తుతం జీవో నెంబర్ 29ను తేవడం ద్వారా మొదటి యాభై లో పదిమంది ఎస్సీలకు ఉద్యోగాలు వచ్చాయి అనుకుంటే, ఆ పది ఉద్యోగాలు వదిలి మిగతా ఆరు ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. మెరిట్ ద్వారా ఉద్యోగం వస్తే ఓపెన్ కాంపిటీషన్లో వదిలేయాలన్నారు. కానీ పదిమంది లెక్కకు తీసుకోవడం వల్ల ఆరుగురు ఎస్సీలను తీసుకొని 16% కోట అయిపోయిందని అంటున్నారని తెలియజేశారు. దీనివలన మరో పదిమంది దళిత విద్యార్థులకు నష్టం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు ఉద్యోగ నియామకాల్లో అన్యాయం జరుగుతుంది కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునర సమీక్షించి రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేకూర్చే విధంగా నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో హుస్సేన్, శ్యామ్, బర్ల రామకృష్ణ, శాంతిరాజ్, జస్వంత్, వెంకట్ ,హరి తదితరులు పాల్గొన్నారు.





## సమూల మార్పుల దిశగా తెలంగాణ విద్యా రంగం

### రేవంత్ పాలనలోనే విద్యారంగానికి పెద్దపీట

**తిరునగరి ఆంజనేయ స్వామి ప్రజాతీర్పు ప్రతినిధి హుజూరాబాద్**

కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం స్థానిక కేసీ క్యాంపులోని మహాత్మ జ్యోతిరావు పూలే, మైనార్టీ గురుకుల పాఠశాలలో కాస్మోటిక్ చార్జీల పెంపు, కామన్ డైట్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల ను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని, విద్యార్థుల సమస్యలను నేరుగా మా వద్దకు తీసుకురావాలని కోరారు. విద్యారంగ అభివృద్ధి విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ప్రభుత్వం వచ్చిన వెంటనే వైద్య, విద్య రంగానికి అధిక నిధులు కేటాయించామని అన్నారు. విద్యార్థుల భోజన సదుపాయం విషయంలో గత ప్రభుత్వానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి చాలా తేడా ఉందని, డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు చరిత్రాత్మక ఘట్టమని తెలిపారు. వసతి గృహాల్లో ఉంటూ చదువుకునే విద్యా ర్థులు బాగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఉన్నత చదువులు చదివి వివిధ రంగాల్లో అత్యున్నత స్థానాల్లో ఉన్న వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం విద్యార్థుల కాస్మోటిక్, డైట్ చార్జీలను 15 సంవత్సరాలుగా పెంచలేదని, గతం లో ఎన్నడూ లేనివిధంగా గురుకులాల అభివృద్ధితో పాటు పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం పాటుపడు తుందని పేర్కొన్నారు. అనంతరం వసతిగృహాల్లోని వంట గది, డైనింగ్ హాల్, తరగతి గదులను ఆయన పరిశీలించారు. అలాగే మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థినిలు డప్పు చప్పులతో ఘన స్వాగతం పలికారు. విద్యార్థులు మొదట విషయ పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలని తద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రభుత్వం మీద బురద చల్లే ప్రయత్నం మానుకోవాలి. విద్యార్థుల భోజన విషయంలో తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని ప్రణవ్ అన్నారు.భోజన విషయంలో ఏదైనా సందిగ్ధం ఉంటే నేరుగా పిల్లలతో కలిసి భోజనం చేసి మాట్లాడాలని సూచించారు. తప్పుడు ప్రచారాలు మానుకోవాలని మరొక్కసారి హెచ్చరించారు.

## మరోసారి గడువు పెంపు..

న్యూఢిల్లీ : ఆధార్ వివరాలను ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు కేంద్రం ఇచ్చిన గడువు ముగియనున్న వేళ భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (ఉడారు) కీలక నిర్ణయం తీసుకుంది. ఈ గడువును మరోసారి పెంచుతున్నట్లు 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేసింది. 2025 జూన్ 14వ తేదీ వరకు.. అంటే ఏకంగా ఆరు నెలలు గడువు పెంచింది. దీంతో ఆధార్ కార్డులో చిరునామా మార్పులు చేసుకోవాలనుకునేవారు వెంటనే ఆన్‌లైన్‌లో ఉచితంగా అప్‌డేట్ చేసుకోవచ్చు. యుఐడిఎఐ నిబంధనల ప్రకారం%ొ% ప్రతి పదేళ్లకోసారి ఆధార్‌కు సంబంధించిన వివరాలను అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. దీనికోసం ఆయా రుజువు పత్రాలు సమర్పించాలి. ఉచిత సేవలు 'మై ఆధార్' పోర్టల్ ద్వారా మాత్రమే అందుబాటులో ఉంటాయి. పేరు, పుట్టిన తేదీ, చిరునామా వంటి మార్పులు చేర్పులు చేసుకోవచ్చు. ఉచితం గడువు ముగిశాక మునుపటిలాగే ఆధార్ కేంద్రాల్లో రూ.50 చెల్లించి అప్‌డేట్ చేసుకోవచ్చు.



## 'ఉపాధి' కార్మికులకు వేతనాలు పెంచాలి

### పార్లమెంటరీ కమిటీ ప్రతిపాదన

న్యూఢిల్లీ : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్ఆర్ఇజిఎ) కింద కార్మికులకు తక్కువ వేతనాలను ఇస్తున్నారని పార్లమెంటరీ కమిటీ ఎత్తిచూపింది. ప్రస్తుత ద్రవ్యోల్బణానికి తగినట్టుగా ఉపాధిహామీ వేతనాల రేట్లను కూడా పెంచాలని, అందుకు తగ్గట్టుగా గ్రామీణాభివృద్ధి శాఖ వేతనాల సూచికలో మార్పులు చేయాలని పార్లమెంటరీ కమిటీ ప్రభుత్వాన్ని కోరింది. ఈ సందర్భంగా 'పట్టణాల్లో కానీ, గ్రామాల్లో కానీ ద్రవ్యోల్బణం, జీవన వ్యయం పెరుగుతోంది. ఈ తరుణంలో చాలా రాష్ట్రాల్లో ఎంజిఎన్ఆర్జిఇజిఎ కింద రోజువారీ వేతనం రూ. 200 గానే ఉంది. ఈ చట్టం అమల్లో ఉన్న అదే రాష్ట్రంలో లేబర్ రేట్లు ఎక్కువగా ఉన్నప్పటికీ.. ఉపాధి వేతనం మాత్రం పెరగలేదు' అని కాంగ్రెస్ ఎంపి సప్తగిరి శంకర్ ఉలక నేతృత్వంలోని గ్రామీణాభివృద్ధి ప్యానెల్ పేర్కొంది. ద్రవ్యోల్బణానికి తగినట్టుగా ఎంజిఎన్ఆర్జిఎ కూలీల వేతనాలు లేవు? వాటిని పెంచలేదు. ఈ పథకం కింద కూలీ పనికివచ్చే వివిధ వర్గాల వారు వేతనం పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. వేతనాలకు సంబంధించి పున:సమీక్షించుకుని ఈ పథకం కూలీలకు వేతనాలను పెంచడానికి ఒక యంత్రాంగాన్ని రూపొందించాలని డిఓఆర్‌డి (గ్రామీణాభివృద్ధి శాఖ)ని పార్లమెంటరీ కమిటీ కోరింది. వివిధ రాష్ట్రాల్లో వేతనాల్లో అసమానతలు ఆందోళన కలిగిస్తున్నాయని ఈ కమిటీ పేర్కొంది. పురుషులతో సమానంగా స్త్రీలకు సమాన వేతనం ఇవ్వాలని, రాష్ట్రం దాన్ని అనుసరించాలని రాజ్యాంగంలోని ఆర్టిక్ 39లోని క్లాజ్ (డి) నిబంధన పేర్కొంటోంది. ఆర్టికల్ 39 నిబంధన ప్రకారం ఎజిఎన్ఇఆర్జిఎ పథకం కింద వివిధ రాష్ట్రాలకు వేర్వేరు వేతనాలు ఉండకూడదు. ఈ నిబంధన ప్రకారం అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఎంజిఎన్ఆర్ఇజిఎ పథక లబ్దిదారులకు అసమానతలు లేని వేతనాలు చెల్లించాలని కమిటీ సిఫార్సు చేసింది. ఈ పథకం కింద ఆర్థిక నిర్వహణ, వేతనాలు, కూలీలకు అందించే మెటీరియల్స్‌లోనూ మరింత మెరుగ్గా ఉండాలని ఈ కమిటీ సిఫార్సు చేసింది. వంద రోజుల పనిదినాలను 150 రోజులకు పెంచాలని కమిటీ సూచించింది.

## కేంద్రం తీరుపై కేరళ ఎంపీలు నిరసన

న్యూఢిల్లీ : అంతులేని విషాదాన్ని చవిచూసిన కేరళలోని వయనాడ్ ప్రాంతాన్ని తగిన నిధులు మంజూరు చేసి ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని కేరళకు చెందిన అఖిలపక్ష పార్లమెంటు సభ్యులు విమర్శించారు. కేరళ పట్ల మోడీ సర్కార్ నిధుల కేటాయింపుల్లో వివక్ష చూపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రకృత్తి విపత్తుకు కకావికలమైన వయనాడ్‌ను ఆదుకునేందుకు తక్షణమే నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 'జస్టిస్ ఫర్ వయనాడ్ (వయనాడ్‌కు న్యాయం చేయాలి)' అనే నినాదంతో కేరళ ఎంపీలు శనివారం పార్లమెంట్ ఆవరణంలో ఆందోళన చేపట్టారు. కొండచరియలు విరిగిపడిన విషాద ఘటనలో భారీగా నష్టం వాటిల్లిన వాయనాడ్‌కు సహాయ ప్యాకేజీ కోసం ప్రకటించాలని డిమాండ్ చేశారు. వయనాడ్ ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా, సిపిఎం ఎంపిలు జాన్ బ్రిట్టాస్, వి శివదాసన్, కాంగ్రెస్ ఎంపిలు కెసి వేణుగోపాల్, కె సురేష్, ఐయుఎంఎల్ ఎంపి మహ్మద్ బషీర్, ఆర్ఎస్‌పి ఎంపి ఎన్‌కె ప్రేమ్‌చంద్రన్‌తో సహా కేరళలోని అన్ని పార్టీల ఎంపిలు పార్లమెంటులోని 'మకర ద్వారం' వద్ద ఆందోళన చేపట్టారు. 'వయనాడ్‌కు న్యాయం చేయండి. వివక్ష చూపవద్దు' అని నినాదాలతో ఆ పరిసర ప్రాంతాలు హోరెత్తాయి. ఈ సందర్భంగా ప్రియాంక గాంధీ వాద్రా మాట్లాడుతూ వయనాడ్‌కు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం నిరాకరిస్తోందన్నారు. వయనాడ్‌తో పాటు హిమాచల్ ప్రదేశ్‌లోని ప్రకృత్తి విపత్తుల బాధితులను రాజకీయాల కారణంగా మోడీ సర్కార్ ఆదుకోవడం లేదని విమర్శించారు. విపత్తుల సమయంలో పాలకులు వివక్ష చూపరాదని ఆమె అన్నారు. ఈ నెల 3న కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిసి అఖిలపక్ష నేతలు ఇప్పటికే వినతిపత్రం సమర్పించారు.



## తెలంగాణ, రాజస్థాన్ పోరు డ్రా

# సంతోశ్ ట్రోఫీ ఫుట్‌బాల్‌టోర్నీ

ప్రతిష్ఠాత్మక సంతోశ్ ట్రోఫీ ఫుట్‌బాల్ టోర్నీలో ఆతిథ్య తెలంగాణకు డ్రా ఎదురైంది. శనివారం స్థానిక శ్రీనిధి దక్కన్ ఎరీనాలో తెలంగాణ, రాజస్థాన్ మధ్య జరిగిన మ్యాచ్ 1–1తో డ్రాగా ముగిసింది. నిర్ణీత సమయంలో ఇరు జట్లు చెరో గోల్ చేశాయి. అంతకుముందు జరిగిన మరో మ్యాచ్‌లో మణిపూర్ 1–0తో సర్వీసెస్‌పై గెలిచి బోణీ కొట్టింది. తెలంగాణ, రాజస్థాన్ మ్యాచ్‌ను సాట్స్ చైర్మన్ శివాసేనారెడ్డి అధికారికంగా ప్రారంభించారు. 57 ఏండ్ల తర్వాత సంతోశ్ ట్రోఫీకి తెలంగాణ ఆతిథ్యమిస్తున్నది.

## హెండ్రిక్స్ సూపర్ సెంచరీ

# దక్షిణాఫ్రికాదే టీ20 సిరీస్



పాకిస్థాన్‌తో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను దక్షిణాఫ్రికా మరో మ్యాచ్ మిగిలుండగానే సొంతం చేసుకుంది. శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రెండో టీ20 పోరులో సఫారీలు 7 వికెట్ల తేడాతో పాక్‌పై ఘన విజయం సాధించారు. పాక్ నిర్దేశించిన 207 పరుగుల లక్ష్యాన్ని దక్షిణాఫ్రికా 19.3 ఓవర్లలో 210/3 స్కోరు చేసింది. ఓపెనర్ రెజా హెండ్రిక్స్(63 బంతుల్లో 117, 7ఫోర్లు, 10సిక్స్‌లు) ధనాధన్ సెంచరీతో కదంతొక్కాడు. ఛేదనలో 28 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన దశలో డస్సెన్(38 బంతుల్లో 66 నాటౌట్, 3ఫోర్లు, 5సిక్స్‌లు)తో కలిసి హెండ్రిక్స్ ఇన్నింగ్స్‌ను గాడిలో పడేశాడు. వీరిద్దరు కలిసి పాక్ బౌలింగ్ దాడిని దీటుగా ఎదుర్కొన్నారు. ముఖ్యంగా హెండ్రి క్స్ తన ఇన్నింగ్స్‌లో 10 సిక్స్‌లు, 7ఫోర్లతో విరుచుకుపడ్డాడు. ఈ క్రమంలో టీ20ల్లో హెండ్రిక్స్ తొలి సెంచరీని ఖాతాలో వేసుకున్నాడు. ఖాన్(2/40) రెండు వికెట్లు తీశాడు. తొలుత సయిమ్ ఆయూబ్(98 నాటౌట్) రాణించడంతో పాక్ 20 ఓవర్లలో 206/5 స్కోరు చేసింది. రెండు పరుగుల తేడాతో ఆయూబ్ సెంచరీ చేజార్చుకున్నాడు. గాలిమ్, బార్ట్‌మన్ రెండేసి వికెట్లు తీశారు. హెండ్రిక్స్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది. దక్షిణాఫ్రికా టీ20 సిరీస్ గెలువడం గత రెండేండ్లలో ఇది తొలిసారి. చివరిసారి ఆగస్టు 2022లో గెలిచింది. ఇరు జట్ల మధ్య ఒక టీ20 పోరులో స్కోర్లు 416 నమోదు కావడం ఇదే తొలిసారి.

# వరుణుడిదే ఆట.. తొలి రోజు వర్షం అంతరాయం

## ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ 28/0 మూడో టెస్టుకు వాన గండం



భారత్, ఆస్ట్రేలియా మూడో టెస్టుకు వేదికైన బ్రిస్బేన్‌పై వరుణ మేఘాలు కమ్ముకున్నాయి. శనివారం మొదలైన టెస్టు తొలి రోజు ఆటకు వరుణుడు ఆటంకం కల్గించాడు. టాస్ గెలిచిన టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్‌శర్మ మరో ఆలోచన లేకుండా ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. మబ్బులు కమ్ముకున్న వాతావరణాన్ని అంచనా వేస్తూ ఆసీస్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. తేమతో కూడిన పిచ్‌పై టీమ్‌ఇండియా బౌలర్లను ఆసీస్ ఓపెనర్లు ఉస్మాన్ ఖవాజ(19 నాటౌట్), నాథన్ మెక్‌స్వీని(4 నాటౌట్) చాకచక్యంగా ఎదుర్కొన్నారు. ముఖ్యంగా స్టార్ పేసర్ బుమ్రా స్పెల్‌ను జాగ్రత్తగా ఆడారు. ఏ మాత్రం తొందరపాటు కనబర్చకుండా క్రీజులో నిలదొక్కుకునేందుకు ప్రయత్నించారు. తొలి సెషన్‌లో ఒకింత తెరిపినివ్వడంతో 25 నిమిషాల వ్యవధిలో ఆసీస్ వికెట్ కోల్పోకుండా 19 పరుగులు చేసింది. అయితే ఆ తర్వాత ఎడతెరిపి లేకుండా వాన రావడంతో మైదానం మొత్తం చిత్తడిగా మారిపోయింది. బుమ్రాను జాగ్రత్తగా ఆడిన ఖవాజ, మెక్‌స్వీని..సిరాజ్, ఆకాశ్‌దీప్‌ను లక్ష్యంగా చేసుకుంటూ బౌండరీలు కొట్టారు. టెస్టులో మిగిలిన నాలుగు రోజులకు కూడా వర్షం అంతరాయం కల్గించనుందన్న వార్తల నేపథ్యంలో మూడో టెస్టుపై ఆసక్తి నెలకొన్నది. ఇదిలా ఉంటే సిరాజ్‌ను లక్ష్యంగా చేసుకుంటూ ఆసీస్ అభిమానులు వెక్కిరించడంపై సునీల్ గవాస్కర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు.



## ఆసియా కప్ ఫైనల్లో భారత్

మహిళల హాకీ జూనియర్ ఆసియకప్‌లో భారత్ ఫైనల్లోకి ప్రవేశించింది. శనివారం జరిగిన సెమీస్‌లో యువ భారత్ 3–1తో జపాన్‌పై అలవోక విజయం సాధించింది. భారత్ తరఫున ముంతాజ్‌ఖాన్ (4ని), సాక్షి రానా(5ని), దీపిక(13 ని) గోల్స్ చేయగా, నికో మరుయమ(23ని) జపాన్‌కు ఏకైక గోల్ అం దించింది. ఆదివారం జరిగే ఫైనల్లో చైనాతో భారత్ తలపడుతుంది.

# కివీస్ 315/9.. ఇంగ్లండ్‌తో మూడో టెస్టు



ఇంగ్లండ్‌తో మూడో టెస్టులో ఆతిథ్య న్యూజిలాండ్ ఇబ్బందుల్లో పడింది. టాస్ కోల్పోయి బ్యాటింగ్‌కు దిగిన కివీస్ తొలి రోజు ఆట ముగిసే సరికి 9 వికెట్ల నష్టానికి 315 పరుగులు చేసింది. ఓపెనర్లు కెప్టెన్ టామ్ లాథమ్(63), విల్ యంగ్(42) శుభారంభంతో మెరుగ్గా కనిపించిన కివీస్ అదే ఒరవడి కొనసాగించలేకపోయింది. ఈ ఇద్దరు కలిసి తొలి వికెట్‌కు 105 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి మంచి పునాది వేశారు. అయితే ఇంగ్లండ్ పేసర్లు మాథ్యూ పాట్స్(3/75), అట్కిన్సన్(3/55) ధాటికి 172/2తో మెరుగ్గా కనిపించిన కివీస్ 231 పరుగులకు 7 వికెట్లు కోల్పోయింది. మిడిలార్డర్‌లో రచిన్రవీంద్ర(18), మిచెల్ (14), బ్లండెల్(21), ఫిలిప్స్(5) విఫలమయ్యారు.

## చంచల్‌గూడ జైలు నుంచి అల్లు అర్జున్

# విడుదల



టాలీవుడ్ నటుడు అల్లు అర్జున్ చంచల్‌గూడ జైలు నుంచి శనివారం ఉదయం 6.40 గంటలకు విడుదలయ్యారు. ఈ మేరకు చంచల్ గూడ జైలు అధికారులు ప్రకటన విడుదల చేశారు. జైలు నుంచి నేరుగా గీతా ఆర్ట్స్ కార్యాలయానికి అల్లు అర్జున్ చేరుకున్నారు. మరికాసేపట్లో అల్లు అర్జున్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి చేరుకోనున్నారు. ఇక అల్లు అర్జున్ నివాసం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇక జైలు వెనుక గేటు నుంచి అర్జున్‌ను అధికారులు బయటకు పంపించారు. గీతా ఆర్ట్స్ కార్యాలయం వరకు పోలీసు ఎస్కార్ట్‌తో అల్లు అర్జున్ చేరుకున్నారు. ఇక సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్‌కు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించడంతో నిన్న చంచల్‌గూడ జైలుకు తరలించిన సంగతి తెలిసిందే. ఈ కేసులో అల్లు అర్జున్ బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించగా, నాలుగు వారాల పాటు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అల్లు అర్జున్ న్యాయవాదులు రూ. 50 వేల పూచీకత్తును జైలు సూపరింటెండెంట్‌కు సమర్పిం చారు.

## 'లంచ్‌కొస్తావా.. మంచ్‌కొస్తావా'.. హీరో పెళ్లిలో భార్యతో కలిసి జక్కన్న డ్యాన్స్..



ప్రముఖ సంగీత దర్శకుడు కీరవాణి తనయుడు, హీరో శ్రీసింహ కొత్త జీవితం ప్రారంభించనున్నాడు. సీనియర్ నటుడు, రాజకీయ నాయకుడు మురళీ మోహన్ మనవరాలు రాగ మాగంటితో కలిసి వైవాహిక బంధంలోకి అడుగు పెట్టనున్నాడు. ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్ లో భాగంగా సంగీత్ వేడుక గ్రాండ్ గా నిర్వహించారు. ఈ క్రమంలోనే సతీసమేతంగా అన్న కుమారుడి వివాహానికి హాజరయ్యారు జక్కన్న. సంగీత్ లో భాగంగా భార్య రమా రాజమౌళితో కలిసి అదిరిపోయే స్టెప్పులేశారు. రవితేజ– పూరీ జగన్నాథ్ కాంబినేషన్‌లో వచ్చిన అమ్మానాన్న ఓ తమిళ అమ్మాయి సినిమాలోని 'లంచ్‌కొస్తావా.. మంచ్‌కొస్తావా.. పాటకు స్టెప్పులేశారు రాజమౌళి. స్టేజీపై భార్యతో కలిసి రాజమౌళి మాస్ స్టెప్పులు వేసిన డ్యాన్స్ వీడియో సోషల్ మీడియాలో ప్రస్తుతం తెగ వైరలవుతోంది. శ్రీసింహ విషయానికి వస్తే.. రాజమౌళి తీసిన పలు సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా నటించాడు.

## బాలీవుడ్ గడ్డపై నార్త్ హీరోయిన్స్ కంటే ఈ అమ్మడికే ఆఫర్స్ ఎక్కువ.!

తెలుగు హీరోలు ఎలాగూ బాలీవుడ్‌పై దండయాత్ర మొదలుపెట్టారు.. అక్కడి హీరోలకు నిద్ర లేకుండా చేస్తున్నారు. ఇప్పుడు వాళ్లకు తోడు హీరోయిన్లు కూడా బ్యాగులేసుకుని బాలీవుడ్‌కు బయల్దేరుతున్నారు. అతిథుల్లా అలా వెళ్లి ఇలా రావడానికి మాత్రం కాదు.. అక్కడే ఉండిపోవడానికి ప్లాన్ సిద్ధం చేస్తున్నారు. అందులో ఓ భామ అందరికంటే ముందున్నారు. మరి ఎవరామె.? టాలీవుడ్ హీరోలకు మాత్రమే కాదు.. హీరోయిన్లకు కూడా ఇప్పుడు పాన్ ఇండియన్ మంత్రం పని చేస్తుంది. తెలుగు హీరోలు ఎలాగూ బాలీవుడ్‌పై దండయాత్ర మొదలుపెట్టారు.. అక్కడి హీరోలకు నిద్ర లేకుండా చేస్తున్నారు.

ఇప్పుడు వాళ్లకు తోడు హీరోయిన్లు కూడా బ్యాగులేసుకుని బాలీవుడ్‌కు బయల్దేరుతున్నారు. అతిథుల్లా అలా వెళ్లి ఇలా రావడానికి మాత్రం కాదు.. అక్కడే ఉండిపోవడానికి ప్లాన్ సిద్ధం చేస్తున్నారు అందులో ఓ భామ అందరికంటే ముందున్నారు. మరి ఎవరామె.? టాలీవుడ్ హీరోలకు మాత్రమే కాదు.. హీరోయిన్లకు కూడా ఇప్పుడు పాన్ ఇండియన్ మంత్రం పని చేస్తుంది. ముఖ్యంగా సౌత్ హీరోయిన్లకు అక్కడ్నుంచి మంచి ఆఫర్స్ వస్తున్నాయి. ఈ క్రమంలోనే రాబోయే బాలీవుడ్ ఫ్యూచర్ అంతా రష్మిక మందన్ననే కనిపిస్తున్నారు.



Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020